Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 90 పేజీలు 8 వెల : 5 మంగళవారం 23 సెప్టెంబర్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో

# గేమ్‌ఛేంజర్

- జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్
- మేడిన్ ఇండియా మరింత బలోపేతం
- స్వదేశీ వస్తువులనే వినియోగించాలి
- జీఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం
- అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు




**అమరావతి:** జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ. 8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు . గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ– వేశాం. హెచ్‌ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ– వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ. 8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్‌ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హమీ’అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర–టె–రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరిని ఏర్పాటు–చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం.



2లో..

## మహారాష్ట్ర, యూపిలను మించాలి

- ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం
- 25 లక్షల హెక్టార్లకు హార్టికల్చర్ పెంపు
- వ్యవసాయరంగంపై చర్చలోసిఎం చంద్రబాబు
- వ్యవసాయాన్ని జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చన్నాయుడు



2లో..

## కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

- పారిశ్రామివేత్తలు పారిపోయేలా ఉండరాదు
- పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు
- అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్

## పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

- చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జీషీట్
- అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్
- ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం



అమరావతి: పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు.



2లో..

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

- బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి
- బోనస్ ప్రకటన సందర్భంగా సిఎం వెల్లడి



2లో..

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

హైదరాబాద్‌లో ఏర్పాటు–చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు– తెలిపారు.

- ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ
- హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

## పేదల ఇళ్లపై బుల్డోజర్లు



2లో..

- కాంగ్రెస్‌ను నమ్మనిందుకు నిండా మునిగారు
- బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్

సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.



2లో..

## దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు–, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు.



2లో..

## బంగారం ధరలు మరింత ప్రియం

వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు



2లో..

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య

విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు– ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది.



2లో..

## నగరంలో మరోమారు కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

## బంగారం ధరలు మరింత ప్రియం



న్యూఢిల్లీ: బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం



హైదరాబాద్: ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను అక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని అక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

## తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర



హైదరాబాద్: తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుందన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉదృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మొత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కస్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక



న్యూఢిలీ: అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు.
భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు-
ప్రజల నుంచి ఎంతో
భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి



**హైదరాబాద్:** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుము కున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చీబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం
ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.
తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును
ఆనుకొని ఉన్న
దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

మేడ్చల్: హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పేదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పోగొట్టు-కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు-.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు- స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు.
ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు-న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు.
రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు-న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ.15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

## మహారాష్ట్ర, యూపిలను మించాలి

అమరావతి:ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయరంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా
మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు- సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి' అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉంచామని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు.
డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటు-న్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

అమరావతి: పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు- చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహారించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

# “అయ్యా... సీఎం గారు మా అమ్మకు పెన్షన్ ఇచ్చి మమ్ములను ఆదుకోండి.!

**ఎమ్మిగనూరు రూరల్ కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం మండలం, దైవందిన్నె గ్రామంలో సంకటి ప్రసన్న రాజు అనే 14 సంవత్సరాల ముక్కు పచ్చలారని బాలుడు అయ్యా...సీఎం గారు మా అమ్మకు పెన్షన్ ఇచ్చి మమ్ములను ఆదుకోండని ధీనంగా అటు అధికార ప్రజా ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నాడు, ఒ




వైపు సంవత్సరం క్రితం అనారోగ్యంతో తండ్రి మరణం ఓ వైపు అనారోగ్యం పాలై పక్షవాతంతో తల్లి మంచం మీద పడడంతో ఆస్తి పాస్తులు లేక చిన్న వయసులోనే చదువుసంధ్య మానేసి కేవలం తల్లి ఆరోగ్యం ఆలనాపాలన కోసం కూలీ నాలి చేస్తూ ఏన్నో హాస్పిటల్స్ లో చూపడం జరిగిందని ఏన్నో డబ్బులు ఖర్చు చేసిన ఫలితం లేదని చివరకు అప్పుల పాలు అయ్యామని ఇక్కడ కనీసం కుటుంబ సభ్యుల, బంధువుల అండదండలు, సహయ, సహకారాలు లేక కుటుంబ భారాన్ని మోస్తూ నెట్టుకొస్తున్నాడు. కావున ధయచేసి మా అమ్మకు ఆరోగ్య పెన్షన్ మంజూరు చేసి మమ్ములను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

# సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె. తిక్కన్నకు విప్లవ జోహార్లు

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



. ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం విప్లవోద్యమ కార్మిక నేత, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె.తిక్కన్న మూడవ వర్ధంతి సభను ,సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు విప్లవకారుల మధ్యన ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ తిక్కన్న వర్ధంతి కార్యక్రమానికి ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు ఎస్.బాలరాజు అధ్యక్షత వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి విప్లవ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు .కామ్రేడ్ తిక్కన్న మూడవ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికే అంకితమయ్యాడని ,తన చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలో కొనసాగాడని అన్నారు .తన చిన్నతనం నుండే ఏటీర్ ఆయిల్ మిల్లులో తన కార్మిక పోరాటం మొదలు పెట్టాడని ,ఆదోనిలో అశేష కార్మిక వర్గాన్ని కూడగట్టుకొని కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబర్ 22వ తేదీన అర్ధరాత్రి అనారోగ్యంతో ఆదోనిలో మరణించారని తెలిపారు. ఆయన మరణం కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విప్లవ పోరాటాలకు తీవ్రమైన నష్టం అని అన్నారు. కే .తిక్కన్న ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశారని తెలిపారు. ఆయన మరణం పీడత ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం అన్నారు .జిల్లాలో ప్రజల కోసం కార్మికుల కోసం రైతాంగ విద్యార్థి ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.నేడు మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 64 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు జరగకపోయినా ఆంధ్రకు అన్ని విధాల అన్యాయం జరుగుతున్న వీరికి పట్టింపు లేదని తెలిపారు. మరోపక్క ప్రగతిశీల శక్తులను, మేధావులపై ,రచయితలపై ఉపా, దేశద్రోహం లాంటి చట్టాలను అమలు చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే క్రమంలో తిక్కన్న మరణం ప్రజానీకానికి తీవ్రమైన నష్టంగా వారు భావించారు.కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడటమే కామ్రేడ్ తిక్కన్న కు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాబు, ఎల్లప్ప,గిడ్డయ్య,జాన్, ఏఐకేఎంఎస్ నాయకులు నరసింహులు,శ్రీనివాసులు, ఉరుకుందు,పి.వై.ఎల్ నాయకులు ఎస్.రాజు,మెహబూబ్,ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24, 25 వ తేదీలలో తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న గౌరవ భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

## భద్రత ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 22**



గౌ. భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ఈ నెల 24, 25 వ తేదీలలో తిరుమల శ్రీవారినీ దర్శించుకోనున్న సందర్భంగా ఏర్పాట్లు ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, జెసి శుభం బన్సల్ తో కలిసి అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ముందస్తు భద్రత ఏర్పాట్లు లో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గౌ. ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తిరుమల శ్రీవారినీ దర్శించుకోనున్న సందర్భంగా ఏర్పాట్లల్లో ఎలాంటి లోపాలకు తావివ్వరాదని తెలిపారు. సమావేశం అనంతరం %ూూా% లో భాగంగా రేణిగుంట విమానాశ్రయం నందు మందస్తు భద్రత లైజన్, భద్రత ఏర్పాట్లపై సమీక్షిస్తూ .. మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ఏర్పాట్లు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. సేఫ్టీ రూమ్ అధునాతన లైఫ్ సపోర్ట్ ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్పోర్టు నందు భద్రత ఏర్పాట్లు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు లోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు రక్షణ ఎక్కడ ??

## ఐక్య విద్యార్థి సంఘాల JAC ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




. ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎమ్మిగనూరు %వీఞూ% 1 ఆంజనేయులును సస్పెండ్ చేయాలివిద్యాశాఖ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఎమ్మిగనూరు లోని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి .రాఖీభ లాంటి విద్యార్థుల ప్రాణాలు జిల్లా కలెక్టర్ గారే కాపాడాలి .గత పది 15 సంవత్సరాలుగా రేకుల షెడ్లలో ప్రైవేట్ పాఠశాలలు నడుపుకుంటూ , విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీసం బిల్డింగ్ కూడా లేకుండా అదే రేకుల షెడ్లలో నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలి . కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ dr సిరి గారి కి ఫిర్యాదు




## జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగను కలిసిన ఎమ్మిగనూరు టౌన్ ఎస్సీ కాలనీ యూత్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం నియోజకవర్గం ఎమ్మిగనూరు టౌన్ జిల్లా ఉప కార్యాలయం నందు నేడు జై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్క ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు టౌన్ ఎస్సీ కాలనీ యువత హనుమంతు జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగను పూలమాలతో సన్మానించి జై భీమ్ ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలుకు ఆకర్షితులై సంఘం ఆధ్వర్యంలోకి వస్తామని తెలుపుతూ, రెండు మూడు రోజుల్లోనే జై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీని మార్పులు చేర్పులు చేస్తామని జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రామ్ జై భీమ్ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు. జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు మద్రి గుంటెప్ప, జై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి 15 బంగారు పతకాలు, రెండు వెండి తట్టలు విరాళం





**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 22.**

శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగాళి జీవోత్తమ మఠం మఠాధిపతి శ్రీమద్ విద్యాధీశ తీర్థ స్వామీజీ రూ.1.80 కోట్లు విలువైన 15 బంగారు పతకాలు, రెండు వెండి తట్టలను శ్రీవారికి బహూకరించారు.ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పేష్కార్ శ్రీరామకృష్ణ కు స్వామీజీ కానుకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బొక్కసం ఇన్ ఛార్జ్ శ్రీ గురురాజ్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భద్రత ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలి



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్ 22**

ఈ నెల అక్టోబర్ 24 మరియు 25 న గౌ. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడానికి జిల్లాకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు, బందోబస్తు విషయంలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, జెసి శుభం బన్సల్ తో కలిసి అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ముందస్తు భద్రత ఏర్పాట్లు లో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గౌ. ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్న నేపథ్యంలో ఏర్పాట్లల్లో ఎలాంటి లోపాలకు తావివ్వరాదని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రదేశాల్లో కూడా విధులు కేటాయించిన అధికారులు అందరూ కూడా సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని తెలిపారు. మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ఏర్పాట్లు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. సేఫ్టీ రూమ్ అధునాతన లైఫ్ సపోర్ట్ ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, హెలిపాడ్ నందు భద్రత ఏర్పాట్లు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. %ూూా% లో తాజ్ హోటల్ సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్.పి సుబ్బరాయుడు తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె. తిక్కన్నకు విప్లవ జోహార్లు

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం విప్లవోద్యమ కార్మిక నేత, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె.తిక్కన్న మూడవ వర్ధంతి సభను ,సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు విప్లవకారుల మధ్యన ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ తిక్కన్న వర్ధంతి కార్యక్రమానికి ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర నాయకులు ఎస్.బాలరాజు అధ్యక్షత వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి విప్లవ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు .కామ్రేడ్ తిక్కన్న మూడవ వర్ధంతి సందర్భంగా లిసిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్నలిమాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికే అంకితమయ్యాడని ,తన చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలో కొనసాగాడని అన్నారు .తన చిన్నతనం నుండే ఏటీర్ ఆయిల్ మిల్లులో తన కార్మిక పోరాటం మొదలు పెట్టాడని ,ఆదోనిలో అశేష కార్మిక వర్గాన్ని కూడగట్టుకొని కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబర్ 22వ తేదీన అర్ధరాత్రి అనారోగ్యంతో ఆదోనిలో మరణించారని తెలిపారు. ఆయన మరణం కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విప్లవ పోరాటాలకు తీవ్రమైన నష్టం అని అన్నారు. కే .తిక్కన్న ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశారని తెలిపారు. ఆయన మరణం పీడత ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం అన్నారు .జిల్లాలో ప్రజల కోసం కార్మికుల కోసం రైతాంగ విద్యార్థి ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.నేడు మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 64 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందన్నారు. రాష్ట్ర విభజన హామీలు అమలు జరగకపోయినా ఆంధ్రకు అన్ని విధాల అన్యాయం జరుగుతున్న వీరికి పట్టింపు లేదని తెలిపారు. మరోపక్క ప్రగతిశీల శక్తులను, మేధావులపై ,రచయితలపై ఉపా, దేశద్రోహం లాంటి చట్టాలను అమలు చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే క్రమంలో తిక్కన్న మరణం ప్రజానీకానికి తీవ్రమైన నష్టంగా వారు భావించారు.కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడటమే కామ్రేడ్ తిక్కన్న కు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు బాబు, ఎల్లప్ప,గిడ్డయ్య,జాన్, ఏఐకేఎంఎస్ నాయకులు నరసింహులు,శ్రీనివాసులు, ఉరుకుందు,పి.వై.ఎల్ నాయకులు ఎస్.రాజు,మెహబూబ్,ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది టిడిపి నాయకులు నవాజ్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం కేబుల కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వస్థనారి స్వశక్త పరివారు అభియాన్ కార్యక్రమం లో ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు నవాజ్ ముఖ్యఅతిథిగా హాజరై నవాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళలు మీకున్న ఆరోగ్య సమస్యలు అన్ని రకాల పరీక్షలు చేయించుకొని పరిష్కారం చేసుకోవాలని చెప్పారు.మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలియచేశారు.కార్యక్రమంలో డాక్టర్ జాన్వి మరియు %MPHEO% విజయ కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు

ఉత్తేజిత దినపత్రిక

# విద్యార్థుల ప్రాణాలు కలెక్టర్ గారే కాపాడాలి

**మామూళ్ల మత్తులో జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లోకి డిప్యూటీ డిఈఓ సైతం ప్రైవేటు పాఠశాల యాజమాన్య అనుమతి తీసుకోవాలని విద్యార్థి సంఘాల ఆగ్రహం**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం పట్టణ మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు గారిని తక్షణమే సస్పెండ్ చేయాలికర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం నందు ప్రైవేటు పాఠశాలలు సరైన విద్యాశాఖ నియమ నిబంధనలు ప్రమాణాలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకొని పట్టణంలో రకీబ్ భాష లాంటి విద్యార్థుల ప్రాణాలకు కలెక్టర్ గారే రక్షణ కల్పించాలని కర్నూల్ కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు విద్యార్థుల సంఘాల జేఏసీ ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ డా" సిరి గారికి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘ JACనాయకులు

ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్, శేఖర్, ఖాజా, అఫ్రిది, రఘునాథ్ మాట్లాడుతూలి కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం నందు సుమారు 42 ప్రైవేటు పాఠశాలలు కలవు ఈ పాఠశాలలో విద్యాశాఖ నియమ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా ఇష్టానుసారంగా పాఠశాలలను నిర్వర్తిస్తు ఉన్న విద్యాశాఖ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అని గత కొన్ని రోజులుగా ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుని విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని సరైన ప్రమాణాలు లేని పాఠశాలలను సీజ్ చేయాలని దశలవారీగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య గత నెల రోజులుగా విద్యార్థుల సంఘాల జేఏసీ గా ఎమ్మిగనూరు పట్టణంలో విద్యాశాఖ నియమ నిబంధనలు పాటించని రవీంద్ర భారతి పాఠశాల, ముబారక్, శ్రీరామ, సెయింట్ జోసెఫ్, రవీంద్ర విద్యానికేతన్, స్టార్ కిడ్స్, శారద పాఠశాల, లిటిల్ ఫ్లవర్, శ్రీ చైతన్య, గ్రీన్ ల్యాండ్,లాంటి మరో 42 పాఠశాలలు పట్టణంలో కలవు ఈ పాఠశాలలో విద్యాశాఖ ప్రమాణాలు అయినా జీవో నెంబర్ %MS%1, జీవో నెంబర్ 74,పాఠశాలప్రారంభించడానికి పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాలకు సమర్పించిన ఏ ప్రమాణాలను కూడా పాటించట్లేదు అన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారుఅదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ప్రతి సంవత్సరం బిల్డింగ్ కు సంబంధించిన మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించిన అప్రూవల్ సర్టిఫికెట్లను అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చేత ధృవీకరించి విద్యాశాఖకు సమర్పించాలి ఇవి ఏవి వారు అందజేయాలిఅదేవిధంగా ప్రతి సంవత్సరం మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ శాఖ నుంచి సానిటేషన్ సర్టిఫికెట్లను విద్యాశాఖకు అందజేయాలి అవి అందజేయలేదు అన్నిఅగ్నిమాపక శాఖ నుంచి భూమి నుంచి ఆరు మీటర్ల ఎత్తు కలిగిన ప్రతి పాఠశాల ఫైర్ సర్టిఫికెట్లను సమర్పించి అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి ఇవి ఏవి చేయలేదు

ప్రతి పాఠశాలలో %D.ed,B.ed% మరియు టెట్ అర్హత సాధించిన ఉపాధ్యాయుల తోనే బోధన చేయించాలి. ఏ పాఠశాలలో కూడా అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు లేరు

సుమారు 25 సంవత్సరాలు నుండి పాఠశాల నడుపుతున్న రేకుల షెడ్ల లోనే పాఠశాలలు నడుపుతున్నారు పక్కా బిల్డింగులు కట్టుకోలేదు

ప్రతి పాఠశాలలో వారు తీసుకుంటున్న ఫీజు స్ట్రక్చర్ ఫ్లెక్సీ వేసి అతికించి పెట్టాలని విద్యాశాఖ నిబంధన దీన్ని ఎవరూ పాటించట్లేదు పాఠశాలకు విద్యార్థులను పశు వుల్లాగా ఆటోలో, కమర్షియల్ వెహికల్ లో తరలిస్తున్నారు మరియు ఈ స్కూల్ బస్ లో కూడా కేర్ టేకర్ కానీ క్లీనర్ ను కానీ నియమించడం లేదు

కొన్ని పాఠశాల ల యజమానులు పాఠశాల ఆవరణ లోనే నివాసం ఉంటున్నారు

విద్యారుల పాఠ్యపుస్తకాలు అధిక రేట్లకు పాఠశాలలోనే అమ్ముతున్నారు

# పురుగుమందులను ఎమ్మార్పీ రేట్లకి అమ్మాలి : ఏ.ఓ మల్లేష్ కుమార్



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 22**

ఎరువు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకన్నా అధికంగా అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. సోమవారం సి.బెళగల్ మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం నందు మండలంలోని అన్ని గ్రామాల ఎరువు, పురుగు మందుల దుకాణదారులతో మండల వ్యవసాయ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ దుకాణదారులందరూ నానో యూరియా మరియు నానో డీఏపీ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. దుకాణదారులు రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలని, అలాగే రైతులకు తప్పనిసరిగా బిల్లు రసీదు ఇవ్వాలని తెలిపారు.

# ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయంలో పరిష్కరిస్తాం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 22**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయంలో నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి, మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు దరఖాస్తులు వచ్చాయని వారు తెలిపారు. వీటిలో కొత్తకోట గ్రామానికి చెందిన సావిత్రి తమ పొలం చుట్టుకొలతల్లో తేడాలు ఉన్నాయని, పొలాన్ని కొలవాలని దరఖాస్తు వచ్చిందని, అలాగే పట్టాదారు పాస్ బుక్ కొరకు నాలుగు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ లో సి.బెళగల్ -ఎమ్మిగనూరు రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే తల్లికి వందనం సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఏ.ఓ మల్లేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ గోనే నాయక్, ఎంఈఓ జ్యోతి, హౌసింగ్ ఏ.ఈ సుమంత్ పాల్గొన్నారు. పిజిఆర్ఎస్ కు పలువురు మండల స్థాయి అధికారులు గై హాజరయ్యారు.

# దోన్ నియోజకవర్గ ప్రజల సమస్యలు గాలికి వదిలేసి హైదరాబాదులో ప్రెస్ మీట్లల

**టిడిపి నాయకులపై ఆరోపణలు చేయడం తగదు**

**బేతంచెర్ల :ఉత్తేజిత ప్రతినిధి:**



డోన్ నియోజకవర్గ ప్రజల సమస్యలు గాలికి వదిలేసి హైదరాబాద్ ప్రెస్ మీట్ లో ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,కి తగదని సింగిల్ విండో చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్,పట్టణ కార్యదర్శి షేక్షావలి చౌదరి,సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి,అన్నారు.సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాటాలు చేయకుండా చుట్టపు చూపుగా డోన్ నియోజకవర్గానికి రావడం సొంత గ్రామమైన బేతంచెర్లకు వచ్చి హైదరాబాదులో ప్రెస్ క్లబ్ లో కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సమంజసం కాదని అన్నారు.ప్రెస్ క్లబ్ లో డోన్ నియోజకవర్గంలో70 టన్నుల యూరియా బ్లాక్ మార్కెట్ వెళ్లిందని ఆరోపణలు చేయడం సబబు కాదని ఆర్థిక మంత్రిగా పనిచేసిన మీరు రుజువు లేకుండా మాట్లాడడం సరికాదని అన్నారు. బేతంచెర్ల మండలంలోని కొలుములపల్లె గ్రామంలో 200 పాస్ పుస్తకాలకు 400 బస్తాలు యూరియా వస్తే టిడిపి నాయకులు పంచుకొని బ్లాక్ మార్కెట్ లో అమ్మేస్తున్నారని ఆరోపణలు చేయడం నీ స్థాయికి తగదని అన్నారు.గ్రామ వైసీపీ నాయకులే మాజీమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి,చెప్పాడని యూరియా ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పవని సచివాలయ అగ్రికల్చర్ అధికారిని హెచ్చరించడం నిజం కాదా అని అన్నారు.అగ్రికల్చర్ అధికారిణి భర్త హెచ్.కొట్టాల గ్రామ వైసీపీ కార్యకర్త కాదా అని ప్రశ్నించారు. యూరియాను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం తెలియడంతో సొసైటీ చైర్మన్ గా గ్రామానికి వెళ్లి గ్రామ రైతులకు న్యాయం చేశామే అక్రమాలకు పాల్పడలేదని అన్నారు.యూరియా విషయంలో టిడిపి నాయకులు ఒకరిపై ఒకరు ఘర్షణ చేసుకోవడంతో పోలీసులు కేసులు పెట్టడంతో నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు 10 వాహనాలతో వెళ్లగా అనుమతి ఇవ్వకపోవడంతో వెనుతిరిగి వచ్చారని ఆరోపణలు చేయడం మాజీమంత్రి బుగ్గనకు తగదని అన్నారు.మా సొంత పనులపై అమరావతికి వెళ్ళితే ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు పంచాయతీకి వెళ్లారని ఆరోపణలు చేయడం సబబు కాదని అన్నారు.మాజీ మంత్రి హెూదాలో ప్రజల సమస్యల కోసం పోరాటాలు చేసి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వలే తప్ప ఆరోపణలు చేయడం

తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలూరు శ్రీనివాసరెడ్డి,ఉన్నాం సుధాకర్, నాగరాజు ,రమేష్,మధు, రామ్మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసులు తరహాలో చేనేత కార్మికుల జీవనం మౌలిక సమస్యలు లేక అవస్థలు పడుతున్న చేనేత కార్మికులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం**





ఎమ్మిగనూరు పట్టణంలో శివన్న నగర్ ఎల్ లైన్ వీధి నందు మౌలిక సమస్యలు లేక పాములు బెడదతో ప్రాణాలు బిక్కుబిక్కుమంటున్న పట్టించుకోని పాలకులు ఈ ప్రాంతంలో రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ సౌకర్యం తాగునీరు సమస్య అండర్ గ్రౌండ్ సమస్య తీవ్రంగా ఉన్నదని ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బి కాలప్ప పట్టణ నాయకులు కే కృష్ణ సి ఐ టి యు మండల కార్యదర్శి బి రాముడు ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గారికి సమస్యల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ ఆగస్టు 7న చేనేత జాతీయ దినోత్సవం ఎంతో ఆర్భాటంగా జరిపిన పాలకులు క్షేత్రస్థాయిలో చేనేత కార్మికుల సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని ఈ ప్రాంతంలో ఉన్న కార్మికులకు మౌలిక సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు సెప్టెంబర్ కౌన్సిల్ నందు ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని కమిషనర్ గారిని కోరారు వర్షాకాలం చేనేత కార్మికుల గృహాల్లోకి మగ్గం లోకి వర్షం నీరు వస్తున్నందున ఉపాధి లేకుండా పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తపరిచారు ఈ ప్రాంతంలో కనీసం విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో జీవనం కొనసాగిస్తున్నామని ఆవేదన వ్యక్తపరిచారు గౌరవనీయులైన ఎమ్మెల్యే గారు కమిషనర్ గారు మా వీధులను సందర్శించి మేము ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు నాగరాజు ఎల్లప్ప జయమ్మ జయలక్ష్మి కామాక్షి పరిమళ లక్ష్మన్న శీను తదితరులు పాల్గొన్నారు

# GST తగ్గింపు పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి పాలాభిషేకం..

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఎమ్మిగనూరు సెప్టెంబర్ 22 సోమవారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస గారి ఆదేశాల మేరకు....

ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్లో నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, దేశాయ్ నెట్వర్క్ అదినేత మరియు ఆత్మ నిర్భార్ భారత్ ప్రోగ్రాము ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్, బిజెపి జిల్ల కార్యదర్శి దయాసాగర్, బిజెపి పట్టణ సీనియర్ నాయకులు లలిత్ జైన్ లు మాట్లాడుతూ... దేశంలో మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని దీని ద్వారా సుమారుగా 400 రకాల వస్తువులు దీని ద్వారా జీఎస్టీ తగ్గిందని ఇచ్చారని దీనిపై హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు..

ఈ కార్యక్రమంలో..జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ, నందవరం మండల అధ్యక్షులు మఠం రాజశేఖర్ స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి ఉప్పర చరణ్ అలాగే ఎమ్మినూరు మండల ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్,19వ ఇన్చార్జ్ శిల్పి భాస్కర్, పట్టణ బిజెపి నాయకులు..

మాజీ సర్పంచ్, %బూజ% కాలువ చైర్మన్ రామన్న గౌడ్, గోనెగండ్ల మాజీ మండల అధ్యక్షులు సుధా నాయుడు, మాజీ ప్రధాన కార్యదర్శి ఓబులేష్ నాయుడు, ఎమ్మిగనూరు టౌన్ కార్యదర్శి పద్మావతి, 21 వార్డు మహిళా అధ్యక్షురాలు మాధవి లత లు, మాజీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివ, డానియల్, మైనార్టీ నాయకులు సుభాను, అబ్దుల్,హలహర్వి బిజెపి నాయకులు భీమన్న, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ , రజక సంఘం నాయకులు హనుమన్న, నాగరాజు మరియు నియోజకవర్గం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే ఉద్యమిస్తాం

**డక్క కుమార్ రాష్ట్ర కార్యదర్శి**

**అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్22**




కర్నూలు జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం ఎదుట పి పి పి పేరుతో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ చేస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాంమని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి డక్క కుమార్ మరియు నంద్యాల జిల్లా కన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్లే కార్డ్స్ తో కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య – ఖండిస్తున్నాం. రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతితో నిధులు సమకూర్చిందన్నారు.,ఈ కళాశాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కు దూరం చేసే విధంగా పీపీపీ తీసుకువచ్చారు. పి పి పి పేరుతో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ప్రవేట్, కార్పోరేట్ సంస్థలు ఐదు సంవత్సరాలు ఎంబీబీఎస్ కోర్సు దాదాపు 30 నుంచి 50 లక్షలు చేస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు . పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అంత మొత్తం చెల్లించి చదవలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నడపాలని దాని ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య అతి తక్కువ ఖర్చుతో అందుతుంది వారన్నారు. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని తెలియజేస్తున్నాము. మా ప్రభుత్వం వైద్య విద్యార్థులకు అండగా నిలుస్తుందని లోకేష్ బాబు తన యువగలం పాదయాత్రలో వైద్య విద్యార్థులందరికీ సమాన విద్యను అందిస్తామని ఉచిత విద్యను అందిస్తామని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తామని

చెప్పి అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం తీసుకొచ్చిన 17 వైద్య కళాశాలలకు సంబంధించి 1800. మెడికల్ సీట్లు రద్దు చేయమని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ లకు లేఖ రాయడం. చాలా దుర్మార్గం 80 శాతం నిర్మాణం పూర్తి చేసుకొని ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నాయి. ఆ కళాశాలలను 66 సంవత్సరాలు లీజుకు ఇచ్చే విధంగా

%ా%4 విధానాన్ని తీసుకువచ్చి వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తిగా దూరం చేయడమే అవుతుంది . రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి వెంటనే పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి .కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని రద్దు చేసి 17 వైద్య కళాశాలలను ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నడపాలి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్యగా – ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వైద్య విద్యాశాఖ మంత్రులను డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో ఏ ఐ ఫ్ డి స్ కర్నూల్ పట్టణ నాయకులు చరణ్ తేజ్, రవీందర్ రాజు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర లేక ఉల్లి పంట దున్నివేత


**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**



సెప్టెంబర్ 22 సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన హరిజన గోకం తిప్పన్న అలియాస్ దుబ్బన్న అనే రైతు తాను వేసిన ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో సోమవారం ఉదయం ఉల్లిపంటను ట్రాక్టర్ సహాయంతో దున్నివేశారు. తిప్పన్న తనకున్న రెండు ఎకరాల పొలంలో ఒక ఎకర పత్తి, మరో ఎకర ఉల్లి పంటలు సాగు చేశారు. ఉల్లి పంటకు దాదాపు 70000 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉల్లి పంటను పండించారు.ఉల్లి పంట కోతకొచ్చే సమయంలో ధరలు పతనం అవ్వడంతో కోయడానికి, మార్కెట్కు తీసుకోవడానికి ఆదనంగా ఖర్చులు భరించలేక ఉల్లి పంటను దున్నివేశాడు. పోలకల్ గ్రామంలో దాదాపుగా 20 ఎకరాలు పైగా ఉల్లి పంటను రైతులు దున్నివేశారు. మరి కొద్దిమంది రైతులు ఉల్లి పంటను గొర్రెలకు మేతగా విడిచిపెట్టారు.ప్రభుత్వం ప్రకటించిన 1200 రూపాయల మద్దతు ద్వారా ఉల్లి పంట కోయడానికి కూడా సరిపోవని, ప్రభుత్వం మద్దతు ధరను 2500 రూపాయలుగా ప్రకటించాలని, ప్రస్తుతం ఇస్తున్న హెక్టార్కు 50 వేల రూపాయలు పెట్టుబడు కూడా సరిపోవని,ఒక ఎకరంకు 50,000 రూపాయలు నష్టపరిహారము ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఉత్తేజిత దినపత్రిక


# మరోసారి 9 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ..



ఏపీ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు పాలనపై దృష్టి పెడుతూనే.. మరోవైపు ప్రభుత్వ యంత్రాంగం మీద ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే ఇటీవలి కాలంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా ఏపీలో సీనియర్ ఐఏఎస్ అధికారుల నుంచి కలెక్టర్లు, ఎస్పీల వరకూ బదిలీలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా మరో 9 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. పలువురికి పోస్టింగ్ ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు . ఏపీ జెన్‌కో ఎండీగా నాగలక్ష్మిని నియమించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఐజీగా అంబేద్కర్, ఎక్సైజ్ డైరెక్టర్‌గా చామకుర్తి శ్రీధర్ నియమితులయ్యారు. ఆర్ అండ్ ఆర్ డైరెక్టర్‌గా ప్రశాంతి, సీఆర్డీఏ అదనపు కమిషనర్‌గా భార్గవ్ తేజను నియమించారు.

ఇక కృష్ణా జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు నవీన్‌ను ప్రభుత్వం నియమించింది. ఖాదీ గ్రామీణ పరిశ్రమల సీఈఓగా కట్టా సింహాచలం నియమితులయ్యారు. నెల్లూరు జాయింట్ కలెక్టర్‌గా ముగిలి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా మల్లిఖార్జునను నియమిస్తూ ఏపీ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఇటీవల చేపట్టిన బదిలీలలో టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్‌ను మరోసారి నియమించిన సంగతి తెలిసిందే.

అలాగే శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, రెవెన్యూ, ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ముఖేశ్‌కుమార్ మీనా, అటవీ, పర్యావరణశాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే నియమితులయ్యారు.

అలాగే కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది.

పరిశ్రమలు, కార్మికశాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు, రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌లను ఏపీ ప్రభుత్వం ఇటీవల నియమించింది. అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ధాత్రి రెడ్డి, ఏపీ ఫైబర్‌నెట్ ఎండీగా గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ నియమితులయ్యారు. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలతో పాటు డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలు అప్పగించారు.



## వాహన మిత్ర దరఖాస్తులో సమస్యలా..

ఏపీ: ఉచిత బస్సు పథకం అమలుతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం వాహన మిత్ర పథకం అమలు చేయనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆటో రిక్షాతో పాటుగా మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు వాహనమిత్ర పథకం కింద రూ.15,000 ఆర్థిక సాయం అందించనున్నారు. వాహనమిత్ర పథకం కోసం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ కాగా.. దరఖాస్తుల స్వీకరణ గడువు కూడా ముగిసింది. సెప్టెంబర్ 17 నుంచి సెప్టెంబర్ 19 వరకూ దరఖాస్తులు స్వీకరించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరణ చేపట్టారు. అయితే వాహన మిత్ర పథకం పై సమస్యలు ఉన్న వారు అర్జీ నమోదు చేసుకునేందుకు సచివాలయాలలో తాజాగా ఆప్షన్ ఇచ్చారు. వాహనమిత్ర పథకంలో ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ఆఫీసర్, వార్డు సచివాలయంలో డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని సంప్రదించాల్సి ఉంటుంది. ఇక అర్జీ నమోదు కోసం కింది ఆప్షన్లు ఇచ్చారు.

మరోవైపు ఆటో, క్యాబ్స్ వాహనదారులు తమ వాహనాలకు మరమ్మతులు, ఫిట్ నెస్ సర్టిఫికేట్, ఇతర అవసరాల కోసం ప్రభుత్వం ఈ సాయం అందిస్తోంది. సొంత వాహనం ఉండి దానిని నడిపే డ్రైవర్లకు ఈ సాయం అందించనున్నారు. అలాగే ఈ పథకం లబ్ధి పొందాలంటే తెల్లరేషన్ కార్డు తప్పనిసరి. అలాగే కుటుంబంలో ఒకరికి మాత్రమే సాయం అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయ పన్ను చెల్లించేవారు అనర్హులు.వెయ్యి చదరపు అడుగులు మించి స్థిరాస్తులు ఉంటే పథకం వర్తించదు. నెలకు 300 యూనిట్ల లోపు మాత్రమే విద్యుత్ వినియోగం ఉండాలి. రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి.

అలాగే వాహనం ఏపీలోనే రిజిస్టర్ అయి ఉండాలి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోయినా ప్రస్తుతానికి అనుమతిస్తారు. అయితే నెలలోపు ఆ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. వాహనాల పేరు మీద ఎలాంటి పెండింగ్ చలాన్లు ఉండకూడదు. మూడు ఎకరాలలోపు మాగాణి. పదెకరాలలో మెట్ట భూమి ఉండాలి. అంతకు మించి ఉంటే వాహనమిత్ర పథకానికి అనర్హులు అవుతారు. సెప్టెంబర్ 22 నాటికి దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేస్తారు. 24వ తేదీకి తుది జాబితా తయారు చేస్తారు. అనంతరం రవాణా శాఖకు పంపిస్తారు. అక్టోబర్ ఒకటో తేదీ రూ.15000 అకౌంట్లలో జమ చేస్తారు.

# కొత్త పెన్షన్లను మంజూరు చేయాలి.

### కొత్త పెన్షన్లను మంజూరు చేయాలి.:

### సిపిఐ(ఎంఎల్)లి బరేషన్ పార్టీ.డిమాండ్.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 22:**




సోమవారం నాడు సిపిఐ లిబరేషన్. పార్టీ ఆధ్వర్యంలో. మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం. మున్సిపల్ కమిషనర్ బేబీ మేడమ్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాకు. చెరుకు చెర్ల. గాబ్రియల్ . అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్). లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పాటై 15 మాసాల కావస్తున్న. వితంతువు. వికలాంగుల వృద్ధాప్య ఒంటరి మహిళ చేనేత మత్స్య కార్మిక .కిడ్నీ బాధితుల పెన్షన్లు. నేటికీని ఒక్క కొత్త పెన్షన్ మంజూరు కాలేదన్నారు. కనీసం సచివాలయాల్లో అప్లై ఆన్లైన్లో చేసుకునే పరిస్థితి లేదన్నరు దీనివలన చాలామంది పేదలు ఎక్కడ అర్జీ పెట్టుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళితే స్థానికంగా సచివాలయాల్లో అప్లై చేసుకోవాలని లబ్ధిదారులను వెనక్కి పంపించడం జరుగుతుందన్నారు పేదలు మహిళలు పనులు లేక ఆర్థికంగా ఇబ్బందుల గురి అవుతున్నారని అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు .ఎంపీ. ఎమ్మెల్యేలు. పింఛన్ల సమస్యల పైన ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. లేకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ మహిళా సంఘం నాయకురాలు బి లక్ష్మీదేవి వి మల్లమ్మ ముర్తుజాభి. నాయకులు బి రామకృష్ణ బి సుధాకర్ షేక్ మహ్మద్. ఈ భాస్కర్ గౌడ్ బి కృష్ణ డి సోమప్ప మహబూబ్ బాషా మధు పాండురంగడు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతిఉపాధి హామీ శ్రామికులకు ఈకేవైసీ నమోదు చేయండి: ఏపీడి అల్లిపీరన్



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 22**

ఉపాధి హామీ శ్రామికులకు చేస్తున్న ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మిగనూరు క్లస్టర్ ఏపీడి అల్లిపీరన్ అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ శ్రామికుల ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో అర్హత లేని ఉపాధి హామీ జాబ్ కార్డులకు ఈ కేవైసీ రిజిస్ట్రేషన్ చేయకుండా నిజమైన ఉపాధి హామీ శ్రామికులకు మాత్రమే ఈకేవైసీ నమోదు చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అనంతరం సి.బెళగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకాన్ని చేపడుతున్న రైతులకు ప్రతినెల మెయింటెనెన్స్ బిల్లులు చెల్లించాలని, నిర్మాణ దశలో ఉన్న మినీ గోకులాలకు త్వరగా పూర్తిచేసి పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ శ్రామికులకు చేస్తున్న ఈకేవైసీ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, గ్రామాల్లో నిర్మిస్తున్న కంపోస్ట్ పిట్స్, సోప్ పిట్స్ నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రామన్న, జె.ఈ రంగస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పట్టని కూటమి ప్రభుత్వం:

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 22 :**




రైతుల సమస్యలు కూటమి ప్రభుత్వానికి పట్టడం లేదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు వి వి రామకృష్ణ, వి శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు ఎకరాకు రూ 20వేలు పిచ్చి చేతులు దులుపుకోవడం సమంజసం అని ప్రశ్నించారు. ఎకరాకు రూ 50 వేలు, అన్ని పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారుముఖ్యంగా రాష్ట్రంలో బొప్పాయి, సినీ ,అరటి, పొగాకు ఇలా అన్ని పంటలు పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో 60 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తామనడం ప్రకటనకే పరిమితం కాకుండా నిధులు కేటాయించి వెనుకబడిన ప్రాంతాలలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలి ఒక కుప్పంకునీరు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మెడికల్ విద్యను ప్రైవేటీకరణ చేస్తే పేద విద్యార్థులు, వైద్య, విద్యకు దూరమవుతారని తెలిపారు. పేద రోగులకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండదని కనుక మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే పద్ధతులను విరమించుకోవాలని కోరారు.మిడుతూరు మండలంలోని మెట్ట ప్రాంతాలకు హంద్రీనీవా ద్వారా నీరు అందించాలని కోరారు. మిడుతూరు మండలంలో కోతకు గురైన మద్దిగుండం చెరువును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. మద్దిగుండం చెరువు వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే మిడుతూరు మండలంలోని అలగనూరు రిజర్వాయర్ ను తక్షణమే మరమ్మత్తులు చేయాలని కోరారు. సోలార్ పేరుతో రైతుల భూములను కారుచౌకగా కొల్లగొడుతున్నారని వారు ఆరోపించారు, ప్రజా వ్యతిరేక విధానాలు మానకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## చపాతీ, రోటీలకు ఓ న్యాయం.. ఇడ్లీ, దోసెలకు మరో న్యాయమా... జనసేన ఎమ్మెల్యే రిక్వెస్ట్



ఏపీ: కొణతాల రామకృష్ణ చెప్తున్న ప్రకారం.. ఉత్తరాది ఆహారమైన చపాతీ, రోటీ, పనీర్‌లపై జీఎస్టీని సున్నాగా చేశారు. అదే దక్షిణాది ఆహారమైన ఇడ్లీ, వడ, దోసెల మీద మాత్రం ఐదు శాతం జీఎస్టీ విధిస్తోంది కేంద్రం. ఇది దక్షిణాదిపై పూర్తిగా వివక్షతో ఉన్నట్లుగా ఉందని కొణతాల రామకృష్ణ విమర్శ. ఈ నేపథ్యంలో జీఎస్టీ మండలి సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని కొణతాల రామకృష్ణ.. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కోరారు. ఈ సందర్భంగా మంచి సలహా ఇచ్చారంటూ ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కొణతాల రామకృష్ణను అభినందించారు. మరోవైపు ఈ అంశం మీద హోటల్ యాజమాన్యాలు సైతం గందరగోళంలో ఉన్నాయి. రోటీ, పరాటాల మీద జీఎస్టీ మినహాయింపు ఇచ్చినట్లు ప్రకటించారని.. కానీ దక్షిణాది ఆహారమైన ఇడ్లీ, దోసె, ఇడియప్పం, ఇతర దక్షిణాది వంటకాలపై క్లారిటీ లేదంటున్నారు. ఈ విషయంలో కేంద్రం సవరణలు చేయాలని కోరుతున్నారు. మరోవైపు మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చేలా నిత్యావసరాలపై జీఎస్టీని కేంద్రం భారీగా తగ్గించింది

# వాసవి అమ్మవారు శ్రీ చక్ర సహితంగా భక్తులకు దర్శనం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 22**





జై వాసవి దేవి నవరాత్రులలో మొదటి రోజు 22.09.25 స్థానిక శ్రీ చక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శరన్నవరాత్రుల మహోత్సవములు. అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమైనాయి అమ్మవారికి వేకువ జామున సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి విశేష అభిషేకము, పంచామృతాలతో, పంచ ద్రవ్యములతో విశేష అభిషేకము, తదనంతరము గోపూజ , పతాకావిష్కరణ ,కలశ పూజలు కుంకుమార్చన, విశేష పూజలు సాధారణ పూజలు, తదనంతరము మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము. సోమవారం అమ్మవారు మూలవిరాట్ మరియు ఉత్సవమూర్తి భక్తులకు బాలాత్రిపురసుందరి దేవి గా దర్శనం ఇచ్చారు అని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు భీమిశెట్టి జయరామకృష్ణ తెలియజేశారు

ఈ కార్యక్రమంలో యువజన సంఘం, వాసవి మహిళా మండలి ,వాసవి సేవాదళ్ , ఆవోపా ,మిత్ర సంఘాల సభ్యులురు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేసినారు. అని తెలియ చేసినారు.

# ఈ జిల్లాల్లో భారీ వానలు..

ఏపీ: ఆదివారం రోజున పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. మరికొన్ని గంటల్లో ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని శనివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద నిలబడరాదని సూచించింది. అలాగే ఈదురుగాలులు వీచే సమయంలో హోర్డింగ్స్ కింద నిలబడరాదని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు ద్రోణి ప్రభావంతో ఆదివారం ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, శ్రీసత్యసాయి, కడప,



అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

ద్రోణి ప్రభావంతో ఏపీవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నంద్యాల జిల్లాలోని ఉయ్యాల వాడ, మహానందిలోభారీ వర్షం కురిసింది. భారీ వర్షాలతో కోవెలకుంట్ల-జమ్మలమడుగు మార్గంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్రావెల్స్ బస్సు వంతెన మధ్యలో చిక్కుకుపోగా.. అధికా రులు జేసీబీ సాయంతో బస్సులోని ప్రయాణికుల ను కాపాడి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. మహా నంది మండలంలో పాలేరు వాగు ఉద్ధృతితో సమీప ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు అన్నమయ్య జిల్లా రాయచోటిలో భారీ వర్షం బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిం దే. భారీ వర్షానికి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వరదనీటిలో కొట్టుకుపోయి గణేష్, షేక్ ముని, ఇలి యాస్, యామిని అనే నలు గురు చనిపోయారు.మృతుల కుటుంబాలకు ఐదేసి లక్షల చొప్పున పరిహారం అందించింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కూడా వ్యక్తిగతంగానూ లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించారు.

# కొత్త పార్టీ ఏర్పాటుపై కవిత ఇంట్రెస్టింగ్ కామెంట్స్



తెలంగాణ: బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ అయిన కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక కామెంట్స్ చేశారు. తనతో చాలా మంది నేతలు టచ్‌లో ఉన్నారని అన్నారు. కేసీఆర్ కూడా పార్టీ పెట్టే ముందు వందల మందితో చర్చించారని.. తాను కూడా అదే పని చేస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ సహా ఏ పార్టీలో చేరే ఉద్దేశ్యం లేదని అన్నారు. ప్రస్తుతం ఫ్రీ బర్డ్‌లా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల సమస్య తన మనసుకు దగ్గరైందని.. ఏ వర్గానికో కాకుండా ప్రజలందరి కోసం పని చేయాలనుకుంటున్నానని పేర్కొన్నారు. 'నేను ఇప్పుడు ఫ్రీ బర్డ్.. నాకు అన్ని ద్వారాలా తెరిచే ఉన్నాయి. చాలా మంది పెద్దలు నన్ను వచ్చి కలుస్తున్నారు. నాతో టచ్‌లో ఉన్న బీఆర్ఎస్ నేతల లిస్టు చాలా పెద్దది. తండ్రి పార్టీ నుంచి సస్పెండ్ అయిన మొదటి కూతుర్ని నేను. టీఆర్ఎస్ పార్టీ పెట్టే ముందు కేసీఆర్ గారు వందల మంది మేధావులతో కలిసి చర్చించారు. నేను కూడా అదే చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో చేరే ఆలోచన మాత్రం లేదు. కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నాకు ఫోన్ చేయలేదు. నేను ఎవర్నీ అప్రోచ్ కాలేదు.. సీఎం రేవంత్ నా పేరు ఎందుకు తీసుకున్నారో తెలియదు. ముఖ్యమంత్రే కాంగ్రెస్ పార్టీ వీడి వెళ్లిపోతున్నారమో.

ఓ వర్గం కోసం కాదు ప్రజలందరి కోసం పని చేయాలని అనుకుంటున్నా. బీసీ రిజర్వేషన్ల సమస్య నా మనసుకు దగ్గరైంది. ఇరిగేషన్ శాఖ విషయంలో 2016లోనే నేను కేటీఆర్ గారిని అలెర్ట్ చేశా. కాళేశ్వరంలో ప్రాజెక్టు నిర్ణయం మొత్తం కేసీఆర్‌దేనని హరీష్ రావు పీసీ ఘోష్ కమిషన్ ఎదుట చెప్పారు. హరీష్ రావుపై కాళేశ్వరం విషయంలో తప్పు.. మరో విషయంలో కోపం లేదు.' అని కవిత ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

గ్రూప్ 1 అంశంలో రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డారు. గ్రూప్ 1 పరీక్షల విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ హైకోర్టు డివిజన్ బెంచ్, సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో భవిష్యత్తులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లు ఆగిపోతా యనే ఆలోచన ప్రభుత్వం చేస్తోందని ఆమె ఆరోపించారు. అదే సమయంలో, బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ.. ప్రభుత్వం ఆ విషయంపై సుప్రీం కోర్టుకు వెళ్లడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కవిత విమర్శిం చారు. నిరుద్యోగులు, విద్యార్థులకు సంబంధించిన కీలక అంశాలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.



## గ్రూప్-2 అభ్యర్థులకు ఫైనల్ రిజల్ట్‌కు టీజీపీఎస్సీ కసరత్తు..

తెలంగాణ: రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ .. గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాల వెల్లడికి కసరత్తులు చేస్తోంది. ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయగా.. అభ్యర్థుల అర్హతలు, ఇచ్చిన ఆప్షన్లు సహా అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఫైనల్ లిస్ట్‌ను తయారు చేసేందుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి కాగా.. 3 నెలల క్రితమే ఫలితాలు వెలువరించాలని భావించినా.. గ్రూప్-1 పరీక్ష ఫలితాలపై అభ్యర్థులు కేసులు వేయడం, కోర్టుల్లో న్యాయ ప్రక్రియ కారణంగా గ్రూప్-2 ఫలితాలు కూడా ఆలస్యం అయ్యాయి. మరోవైపు.. గ్రూప్-1, గ్రూప్-2 రిజల్ట్స్ కారణంగా గ్రూప్-3 ఫలితాల వెల్లడి కూడా మరింత ఆలస్యం అవుతోంది.

తెలంగాణలో 783 పోస్టులతో గ్రూప్-2 నోటిఫికేషన్‌ను అప్పటి 2022లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ హయాంలో టీజీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ గ్రూప్-2 ఉద్యోగాల కోసం తెలంగాణలో మొత్తం 5,51,855 మంది దరఖాస్తులు చేశారు.. 2024 డిసెంబరులో గ్రూప్-2కు రాత పరీక్షలను టీజీపీఎస్సీ నిర్వహించగా.. కేవలం 2,49,964 మంది మాత్రమే హాజరయ్యారు. ఇక ఓఎంఆర్ పత్రాల్లో తప్పుల్లో, సరిగా బబ్లింగ్ చేయకపోవడం వంటి కారణాలతో మరో 13,315 మంది అభ్యర్థులను టీజీపీఎస్సీ అనర్హులుగా ప్రకటించింది.

ఈ క్రమంలోనే మిగతా 2,36,649 మందికి.. మార్కులతో కూడిన జనరల్ ర్యాంక్ లిస్ట్‌ను ఈ ఏడాది మార్చి 11వ తేదీన టీజీపీఎస్సీ రిలీజ్ చేసింది. 1:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి 3 దశల్లో సర్టిఫికెట్ల పరిశీలనను పూర్తి చేసింది. మొదటి 2 విడతల్లో వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత సరైన అభ్యర్థులు అందుబాటులో లేక మిగిలిన పోస్టులకు.. మెరిట్ జాబితా నుంచి మూడో దశలో మరోసారి పరిశీలనకు పిలిచింది. వీరికి ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పరిశీలన నిర్వహించింది. మరోవైపు.. నోటిఫికేషన్‌లోని కొన్ని పోస్టులకు అవసరమైన మెడికల్ టెస్టులు కూడా పూర్తి చేశాయి. 1,388 పోస్టులతో విడుదల చేసిన గ్రూప్-3 నోటిఫికేషన్‌కు 2024 నవంబర్‌లో రాతపరీక్షలు టీజీపీఎస్సీ నిర్వహించింది. ఈ పరీక్షలకు మొత్తం 2,67,921 మంది హాజరు కాగా.. టెక్నికల్ మిస్టేక్స్ చేసిన 18,364 మందిని అనర్హులుగా ప్రకటించిన టీజీపీఎస్సీ.. మిగిలిన 2,49,557 మంది అభ్యర్థులతో జనరల్ ర్యాంక్ లిస్ట్‌ను ఈ ఏడాది మార్చి 14వ తేదీన విడుదల చేసింది.

## మరోసారి డ్రగ్స్ కలకలం.. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో

హైదరాబాద్‌లో భారీ ఎత్తున మత్తు పదార్థాలు పట్టుబడుతుండటం.. తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. డ్రగ్స్ ముఠాలు, డ్రగ్స్ సరఫరా, డ్రగ్స్ తీసుకునేవారు ఇలా.. చాలా మంది అధికారులకు పట్టుబడుతున్నారు. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు.. డ్రగ్స్ రాకెట్ ముఠా ఆటలు బయటికి వస్తున్నాయి. ఇప్పటికే రకరకాల ప్రభుత్వ సంస్థలు.. డ్రగ్స్ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతుండగా.. తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసి మరీ.. మత్తు పదార్థాలకు చెక్ పెట్టేందుకు అనేక చర్యలు చేపడుతున్నాయి. అయినప్పటికీ.. హైదరాబాద్‌లో భారీ మొత్తంలో డ్రగ్స్ బయటపడుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్‌కు.. ఇంటర్నేషనల్ డ్రగ్స్ ముఠాలకు లింకులు ఉండటం మరింత ఆందోళనగా మారింది. తాజాగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు.. చేపట్టిన తనిఖీల్లో దుబాయ్ నుంచి వచ్చిన ఓ భారత ప్రయాణికుడి వద్ద హైడ్రో ఫోనిక్ గంజాయి లభించింది. విమానం దిగి వస్తున్న ఆ వ్యక్తి అనుమానంగా కనిపించడంతో హైదరాబాద్ జోనల్ యూనిట్ డీఆర్ఐ అధికారులు ప్రశ్నించారు.

అందులో భారీ మొత్తంలో ఈ హైడ్రో ఫోనిక్ గంజాయి ప్యాకెట్లు లభ్యమైనట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు.మొత్తంగా రూ.12 కోట్ల విలువైన 12 కిలోల ఈ గంజాయి దొరికినట్లు డీఆర్ఐ అధికారులు వివరించారు. ఆ వ్యక్తి బ్యాగులో గ్రీన్ కలర్‌లో ముద్దగా ఉన్న పదార్థాన్ని నింపిన కొన్ని ప్యాకెట్లు లభించినట్లు తెలిపారు. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని.. పరీక్షలు చేయగా.. అది ఒక రకమైన గంజాయికి సంబంధించిన పదార్థం అని అధికారులు గుర్తించారు. దీంతో అతడి లగేజీ నుంచి 6 కిలోల హైడ్రో ఫోనిక్ గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. క మరో ప్రయాణికురాలి బ్యాగును చెక్ చేయగా.. అందులో కూడా ఇంకో 6 కిలోల హైడ్రో ఫోనిక్ మిశ్రమం దొరికినట్లు వెల్లడించారు.



## దేశంలోనే తొలి నెట్ జీరో నగరం..

హైదరాబాద్: తెలంగాణలో నిర్మించనున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే ఒక కొత్త శకానికి నాంది పలుకుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో 'పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా ' నిర్వహించిన 12వ వార్షిక సదస్సులో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కొత్త నగరాన్ని కరువు, వరద ముప్పు లేని, భారతదేశపు మొట్టమొదటి ' నెట్ జీరో సిటీ 'గా తీర్చిదిద్దు తామని తెలిపారు. చైనా+1 వ్యూహానికి తెలంగాణను ఒక ప్రత్యామ్నాయంగా నిలబెట్టే లక్ష్యంతో.. ఈ నగర నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మొదటి దశలో 30 వేల ఎకరాల్లో దీని నిర్మాణం జరుగుతుందని తెలిపారు.

2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 160 కి.మీ. భాగాన్ని కోర్ అర్బన్ జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ మధ్య ఉన్న 360 కి.మీ. ప్రాంతాన్ని మాన్యుఫాక్చరింగ్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. రీజినల్ రింగు రోడ్డు వెలుపల ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో మూసీ నది పునరుజ్జీవం, చెరువుల పునరుద్ధరణ, నాలాల సంరక్షణ ద్వారా 'అర్బన్ వాటర్ గ్రిడ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి కంపెనీ, ప్రతి నిపుణుడు 'తెలంగాణ రైజింగ్ విజన్'లో భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పెట్టుబడులతో ముందుకు వచ్చే పరిశ్రమలకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. యువతకు కేవలం జ్ఞానం మాత్రమే కాకుండా నైపుణ్యం కూడా అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విద్య, క్రీడలు, నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించామని వివరించారు. ఈ ప్రణాళికలు తెలంగాణను ఆర్థికంగా, పారిశ్రామికంగా, సామాజికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

## అక్కడ ఎకరం రూ.140 కోట్లు.. అయినా ఎగబడుతున్న కంపెనీలు

హైదరాబాద్: భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సిటీ శివారు ప్రాంతాల్లోనే లక్షలు పలుకుతుంది. ఇక నగరంలో అయితే కోట్ల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఐటీ కారిడార్, ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఎకరం భూమి దగ్గర దగ్గర వంద కోట్ల రూపాయలు పలుకుతోంది. నగరంలో భూములు, ప్లాట్లు వేలం వేస్తే ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మరోసారి భూముల వేలానికి రెడీ అవుతోంది. కనిష్టంగా రెండు వేల కోట్ల రూపాయలు ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన రాయదుర్గం ప్రాంతంలో భూములను వేలం వేయడానికి ప్రభుత్వం సిద్ధమయ్యింది. దీనిలో భాగంగా నాలెడ్జ్ సిటీలోని 18.67 ఎకరాల భూమిని ఈ వేలం వేయడానికి టీజీఐఐసీ(తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) అన్ని ఏర్పాట్లు చేసింది. ఇక్కడ ఎకరం భూమికి ప్రారంభ ధర రూ.101 కోట్లుగా నిర్ణయించింది. అయితే పలు నిర్మాణ సంస్థలు ఎకరాకు ఏకంగా 140 కోట్ల రూపాయలకు పైగానే చెల్లించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. కోకాపేట మించి ఇక్కడ భూముల ధర పలుకుతాయని రియల్టీ నిపుణులు అంటున్నారు.

భూములు వేలం వేయాలని నిర్ణయించుకున్న టీజీఐఐసీ సర్వే నం.83/1 ప్లాట్ నంబర్ 19లోని 11 ఎకరాలతో పాటుగా ఇదే సర్వే నంబర్‌లో ప్లాట్ నం.15 ఏ/2లోని 7.67 ఎకరాలను వేలం వేయాలని నిర్ణయించుకుంది.

అయితే ఈ భూములు ఎయిర్‌పోర్ట్ జోన్ పరిధిలోకి వస్తాయి. ఏఏఐ మూడు సంవత్సరాల క్రితం అనగా 2022లో నిబంధనలను సవరించింది. దీని ప్రకారం ఈ ప్రాంతంలో అపరిమిత భవన నిర్మాణ ఎత్తు (ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్-ఎఫ్ఎస్ఐ)కు పర్మిషన్ లేదు. అయితే ఎఫ్ఎస్ఐపై ఆంక్షలున్నప్పటికీ భారీ ధర పెట్టేందుకు బిడ్డర్లు వెనుకాడటం లేదు.. నాలెడ్జ్ సిటీ సుమారు 470 ఎకరాలలో విస్తరించి ఉండగా.. ఇక్కడ 100కు పైగా ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలు ఉన్నాయి. .

వచ్చే నెల అనగా అక్టోబర్ 6న ఈ భూములకు ఈ వేలం నిర్వహించనున్నారు. అయితే ఈ వేలం పాటలో మన దేశానికి చెందిన కంపెనీలు మాత్రమే కాక విదేశీ నిర్మాణ సంస్థలు కూడా పోటీ పడుతున్నాయి.

వచ్చే నెల వేలం పాట ఉండటంతో.. ఇప్పటికే 34 మంది బిడ్డర్లు.. నాన్ రీఫండబుల్ డాక్యుమెంట్ ఫీజు కింద.. ఒక్కో ప్లాట్‌కు రూ.10 లక్షల చొప్పున చెల్లించినట్లు టీజీఐఐసీ తెలిసింది. పలు నిర్మాణ కంపెనీలు ఇక్కడ ఎకరం భూమికి రూ.140 కోట్లకు పైగా బిడ్డింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మల్టీ నేషనల్ కంపెనీలు, ఐటీఈఎస్, ఐటీ కంపెనీలు, మల్టీ లెవల్ బిల్డింగ్‌లు, వినోద కేంద్రాలు ఉన్నాయి. దీంతో రాయదుర్గంలో స్థలాలకు డిమాండ్ అధికంగా ఉంది.

## వెంకట్రామిరెడ్డి ఐఏఎస్ పదవికి రాజీనామా చేశారా లేదా..

తెలంగాణ: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన వెంకట్రామిరెడ్డి ఎన్నిక చెల్లదంటూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ని తాజాగా విచారించారు. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెంకట్రామిరెడ్డి రాజీనామాకు సంబంధించిన పూర్తి వివరాలు లేకుండా.. పిటిషన్ ఎలా దాఖలు చేశారని హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పూర్తి వివరాలు తెలుసుకొని మూడు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని హై కోర్టు ఆదేశించింది.

అయితే ఆయన ఎన్నిక చెల్లదంటూ జగిత్యాల జిల్లాకు చెందిన జె.శంకర్‌తో పాటు మరొకరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి 2021, నవంబర్ 15 వరకు అధికారిగా పనిచేశారు. అదే సమయంలో ఆయన బీఆర్ఎస్ పార్టీలో చేరాలని భావించి స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఐఏఎస్ అధికారుల స్వచ్ఛంద పదవీ విరమణ నియమాల ప్రకారం, నోటీసు ఇచ్చిన మూడు నెలల్లో డీఓపీటీ నుంచి ఆమోదం తప్పనిసరి. అయితే వెంకట్రామిరెడ్డి



తన పదవీకి రాజీనామా చేయలేదని.. అలానే ఆయన పదవీ విరమణ పత్రాలు కూడా తమకు అందలేదని అధికారులు తెలిపారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం నాడు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌ల డివిజన్ బెంచ్ విచారించింది. ఈక్రమంలో పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. వెంకట్రామిరెడ్డి.. 2021 నవంబర్ 15వరకు కూడా మెదక్ కలెక్టర్‌గా ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ పదవికీ పోటీ చేయడం కోసం ఆయన నవంబర్ 15న తన పదవికి రాజీనామా చేశారు. అదే రోజున అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆయన రాజీనామాను అంగీకరించింది. మరుసటి రోజున అనగా నవంబర్ 16న ఆయన ఎమ్మెల్సీ నామినేషన్ సమర్పించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డి రాజీనామాను కేవలం రాష్ట్ర సర్కారు మాత్రమే ఆమోదించిందని.. కేంద్రం ఆమోదించకుండానే ఆయన ఎమ్మెల్సీ అయ్యారని కోర్టుకు తెలిపారు. అలానే కేంద్రం వద్ద వెంకట్రామిరెడ్డి రాజీనామా పత్రం లేదని తెలిపారు. అందువల్ల ఆయన ఎమ్మెల్సీగా కొనసాగడం నిబంధనలకు విరుద్ధమని ప్రకటించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈసీ తరపు సీనియర్ న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ.. వెంకట్రామిరెడ్డి ఐఏఎస్ పదవికి రాజీనామా చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. దీని ఆధారంగానే వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్సీ నామినేషన్ పేపర్లను ఆమోదించామని తెలిపారు. అయితే సర్వీస్ రూల్స్ ప్రకారం ఆయన రాజీనామాను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాల్సి ఉందని అంగీకరించారు. ఇరు వైపుల వాదనలు విన్న కోర్టు అదనపు అఫిడవిట్ వేయాలని సూచిస్తూ.. వాయిదా వేసింది.

## మహిళా సంఘాలకు సీతక్క కీలక ప్రకటన

తెలంగాణ: మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికం నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నామని.. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. హైటెక్ సిటీలో 'సరస్ మేళా'ను ప్రారంభించిన ఆమె.. మహిళా సంఘాలకు మరిన్ని వ్యాపార అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సరస్ మేళాలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. హైటెక్ సిటీ వంటి విలువైన స్థలాన్ని గ్రామీణ మహిళల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచి, ఆర్థికంగా నిలదొక్కుకు నేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిగా మార్చడమే తమ లక్ష్యమని.. ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలు అందించామని తెలిపారు. తీసుకున్న రుణాలను మహిళలు 98 శాతం తిరిగి చెల్లిస్తున్నారని ఇది బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరించడానికి కారణమని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలతో మొదలైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లోకి అడుగుపెడుతోందని.. నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడిపి ఆరు నెలల్లో రూ. 13.7 లక్షల ఆదాయం సంపాదించిందని ఉదాహరణగా చెప్పారు. సోలార్ పవర్ ప్రాజెక్టులతో సహా మరిన్ని వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని మంత్రి వెల్లడించారు. మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని అన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం నిర్మూలనే తమ ప్రధాన లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. మహిళలకు గుడ్‌న్యూస్ చెబుతూ.. హైదరాబాద్ నగరంలో మరిన్ని ప్రదేశాలను కూడా ఇలాంటి ప్రదర్శనలకు కేటాయిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సులభంగా రుణాలు అందించిన బ్యాంకర్లను ఆమె సన్మానించారు. ఈ సరస్ మేళా ఈ నెల 29 వరకు కొనసాగుతుంది. ఇందులో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల చేతి వృత్తుల ఉత్పత్తులు, వంటకాలు, సహజ సిద్ధమైన వస్తువులు అందుబాటులో ఉంటాయి.




## ఇంటి వద్దే ప్రభుత్వ వైద్య సేవలు.. మెడికల్ టెస్టులు, మందుల పంపిణీ

తెలంగాణ: కార్మికుల కోసం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇంటివద్దే వైద్యసేవలను అందిస్తూ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. హైదరాబాద్ నగరానికి 50 కిలోమీటర్ల పరిధిలో నివసించే కార్మికులు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. 40 ఏళ్లు పైబడిన బీమా కార్మికుల వార్షిక ఆరోగ్య పరీక్షలు ఇంటివద్దే అందుబాటులో ఉన్నాయి. 60 ఏళ్లు పైబడిన ఆధారపడిన కుటుంబ సభ్యులకు వైద్యుల సిఫార్సుల మేరకు వీరికి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారు. ఈ సేవలు పొందడానికి, కార్మికుల ప్రస్తుత చిరునామా ఈఎస్ఐసీ పోర్టల్‌లో కచ్చితంగా నమోదై ఉండాలి. చిరునామాలో మార్పులు ఉంటే వెంటనే అప్‌డేట్ చేసుకోవాలి. వైద్యుల సిఫార్సులతో సంబంధం లేకుండా 40 ఏళ్లు పైబడిన కార్మికులకు వార్షిక ఆరోగ్య పరీక్షలు చేస్తారు. వీటిలో సాధారణంగా హెచ్‌బీఏ1సీ, యూరియా, క్రియాటినైన్, ఎల్ఎఫ్‌టీ, లిపిడ్ ప్రొఫైల్, ఎలక్ట్రోలైట్స్, సీబీపీ వంటి పరీక్షలు ఉంటాయి. ఈఎస్ఐసీ వైద్యులు సూచించినట్లయితే.. థైరాయిడ్, బ్లడ్‌గ్రూపింగ్, యూరిన్, హెచ్‌బీఎస్ఏజీ, టైఫాయిడ్ పరీక్షలు కూడా చేస్తారు. పరీక్షలు పూర్తయ్యాక, మందులను కూడా ఇంటికే పంపిస్తారు.

### ఎలా బుక్ చేసుకోవాలి?

AAA+' (ఆస్క్ యాన్ అపాయింట్‌మెంట్) యాప్‌ను ఆండ్రాయిడ్ లేదా ఐవోఎస్ ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌లో, మీ ఐపీ నంబర్‌ను నమోదు చేస్తే, ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేయగానే, కార్మికుడి వివరాలు కనిపిస్తాయి. 'హోమ్ శాంపిల్' ఆప్షన్‌ను ఎంచుకుని, మీకు కావాల్సిన తేదీని బుక్ చేసుకోవచ్చు. వైద్య పరీక్షల కోసం థర్డ్‌పార్టీ ఏజెంట్లు మీ ఇంటికి వచ్చి శాంపిల్స్ సేకరిస్తారు. అలాగే.. ఈఎస్ఐసీలో వైద్యుల అపాయి ంట్‌మెంట్ కోసం కూడా ఈ యాప్ ఉపయోగించు కోవచ్చు. దీనివల్ల ఓపీలో గంటల తరబడి వరుసలో నిలబడాల్సిన అవసరం ఉండదు.

తెలంగాణలో దాదాపు 18 లక్షల మంది కార్మికులు ఈఎస్ఐసీ పరిధిలో ఉన్నారు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 60 లక్షల మందికి పైగా ఉన్నారు. వీరిలో సగానికి పైగా కుటుంబాలు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే నివసిస్తున్నాయి. ఇంటివద్దే వైద్యసేవలు అందించడం ద్వారా కార్మికులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా.. ఆరోగ్య సంరక్షణ మరింత సులభమవుతుంది. ఈ ప్రత్యేక కార్యక్రమం కార్మికులకు ఉపయోగకరంగా ఉంటుందని వైద్యాధికారులు చెబుతున్నారు.





# మరక మాయం..

అప్లై మొక్కజొన్న పిండి.. కార్న్ స్టార్చ్.. దీనిని మనం ఇంట్లో ఎన్నో రకాలుగా వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి. బట్టలపై నూనె పడిందా.. ఇది అప్లై చేస్తే మరక మాయం.. వంటల దగ్గర్నుంచి ఇంట్లో ఎన్నో పనుల వరకూ కార్న్ స్టార్చ్‌ని చాలా విధాలుగా వాడొచ్చు. కూరలు, చైనీస్ వంటల్లో గ్రేవీ చిక్కగా రావడానికి మనం మొక్కజొన్న పిండిని వాడతాం. కొన్ని స్నాక్స్ క్రిస్పీగా రావడానికి కూడా వీటిని వాడొచ్చు. అదే విధంగా ఇంట్లోని వస్తువులని క్లీన్ చేయడానికి కూడా ఈ కార్న్ స్టార్చ్‌ని వాడొచ్చు. స్ప్రే చేయడం.. అదే పెద్ద గిన్నెలోరెండు కప్పులు గోరువెచ్చని నీరు పోసి దానికి ఓ టేబుల్ స్పూన్ కార్న్ స్టార్చ్, ఓ టేబుల్ స్పూన్ వెనిగర్ వేసి బాగా కలపండి. వీటిని వస్తువులపై స్ప్రే చేసి తర్వాత పేపర్ టవల్‌తో క్లీన్ చేయండి.

అలానే ఈ పేస్టుతో గాజు వస్తువులు, తలుపులు, గ్లాసులు వంటి వాటిని కూడా క్లీన్ చేయొచ్చు. దీంతో అవి కొత్తవాటిలా మెరుస్తాయి. రెగ్యులర్‌గా కాకపోయినా నెలకి ఓ సారైనా క్లీన్ చేయడం మంచిది. ఈ పిండిని క్లీన్ చేయడం వల్ల వెండి వస్తువులు కొత్తగా తళతళ మెరుస్తాయి. అందుకోసం 1 టేబుల్ స్పూన్ కార్న్ స్టార్చ్ తీసుకుని దానికి 2 టేబుల్ స్పూన్ల నీరు తీసుకుని క్రీమ్‌లా చేయాలి. దీనిని వెండి వస్తువుల మీద వేసి కాసేపు ఉంచి ఆ తర్వాత చక్కగా ఓ గుడ్డతో క్లీన్ చేయాలి. ఆ తర్వాత అవి చక్కగా మెరుస్తాయి. నూనె పడిన ప్రాంతంలో పిండిని చల్లండి. దానిని అలానే 12 గంటల పాటు అలానే ఉంచండి. ఇప్పుడే ఈ పిండి బట్టల్లోని నూనెని పీల్చుకుంటుంది. తర్వాత ఈ బట్టలని నీటితో వాష్ చేసి ఎండలో ఆరేస్తే చాలా వరకూ మరక పోతుంది. కొన్నిసార్లు బట్టలపై అనుకోకుండా నూనె పడుతుంది. ఇవి ఎంతగా డిటర్జెంట్‌తో క్లీన్ చేసినా పోవు. అలాంటప్పుడు ఈ కార్న్ స్టార్చ్ సమస్యని ఈజీగా దూరం చేస్తుంది. ఆయిల్ మరకలే కాదు.. బట్టలపై పడిన ఎలాంటి మరకలైనా ఈ పేస్ట్ మాయం చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.









# కొత్త చెప్పులు కరుస్తున్నాయా..?

కొత్త చెప్పులు వేసుకుంటే.. చాలామంది కాళ్లు కరుస్తుంటాయి. దీని కారణంగా వాళ్లు సౌకర్యవంతంగా నడవలేరు, కాళ్లు బొబ్బలు కూడా వస్తుంటాయి. కొత్త చెప్పులు కాళ్లను కరవకుండా కొన్ని టిప్స్ సహాయపడతాయి.

కొత్త చెప్పులంటే.. ఎవరికి ఇష్టం ఉండదు. అమ్మాయిలైతే.. పార్టీవేర్, ఆఫీస్ వేర్, ఫ్లాట్స్, హీల్స్, షూస్.. ఇలా రకరకాల పాదరక్షకలు వాడుతుంటారు. కొత్తచెప్పులు చూడటానికి బాగానే ఉంటాయిగానీ.. వేసుకుంటేనే కాస్త ఇబ్బంది పెడుతుంటాయి. అలవాటయ్యే వరకు.. మన పాదాలకు రాసుకుంటాయి. దాంతో చిన్న గాయం లేదా దద్దుర్లు ఏర్పడతాయి. చెప్పులు కాళ్లను కరుస్తుంటే.. చాలా ఇబ్బందిగా ఉంటుంది, సౌకర్యవంతంగా నడవలేం కూడా. అంతేకాదు, కొన్ని సార్లు చెప్పులు వదులుగా ఉంటాయి. కొత్త చెప్పులు కరవకుండా, వదలైన చెప్పులు సౌకర్యవంతంగా వేసుకోవడానికి.. ఎలాంటి టిప్స్ ఫాలో కావాలో ఈ స్టోరీలో చూద్దాం. అతేకాదు, చెప్పులు కరచిన గాయాలను తగ్గించాలో కూడా తెలుసుకుందాం.

కొత్త చెప్పులు వేసుకున్నప్పుడు.. కాళ్లకు డియోడరెంట్ లేదా హెయిర్ సీరమ్ అప్లై చేయండి. ఇలా చేస్తే.. పాదాలు, పాదరక్షలకు మధ్య రాపిడి తగ్గుతుంది. దీంతో మీరు సౌకర్యవంతంగా నడవచ్చు. మీరు కొత్త చెప్పులు వేసుకునే ముందు పాదాలకు కొబ్బరి నూనె లేదా పెట్రోలియం జెల్లీ అప్లై చేసుకోండి. ఇలా చేస్తే.. చెప్పులు కాళ్లను కరవకుండా ఉంటాయి. ఒరుసుకుంటున్న చోట బ్యాండెయిడ్ లేదా సర్జికల్ టేప్ వేయండి. వీటిలోనూ ట్రాన్స్‌పరెంట్ రకాలు ఉంటాయి. వాటిని వేసుకుంటే కనిపించవు, పైగా సౌకర్యవంతంగా ఉంటాయి. కొత్త షూల్లో బేబీ పౌడర్‌ని బాగా చల్లి ఆపై వేసుకున్నా బొబ్బల పడవు. కొత్త చెప్పులు వేసుకున్నప్పుడు.. న్యూడ్ కలర్ సాక్స్‌లు వేసుకోండి. ఇలా చేస్తే.. చెప్పులు కాళ్లను కరవకుండా ఉంటాయి. చాలామంది ఎత్తు మడమల చెప్పులు వేసుకున్నప్పుడో, కాస్త వదులుగా ఉన్న చెప్పులూ, కొత్త బూట్లతో నడుస్తున్నప్పుడో చాలా ఇబ్బంది పడుతుంటారు. ఆ సమస్యల్ని తగ్గించుకోవాలంటే 'హీల్ గ్రిప్స్, హై హీల్ ప్యాడ్స్ ఉంటాయి. ఇవి వేసుకుంటే.. సౌకర్యవంతంగా నడవచ్చు.

నొప్పిని, బొబ్బలు ఇలా తగ్గించండి..

చెప్పులు కరచిన వద్ద.. ఒక వస్త్రంలో ఐస్ క్యూబ్స్ వేసి కాపడం పెట్టండి. ఇలా చేస్తే నొప్పి, వాపు తగ్గుతాయి. చెప్పులు కరిచిన చోట, బొబ్బలు ఏర్పడి చోట కలబంద గుజ్జు అప్లై చేయండి. కలబందలో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి, మంటను తగ్గిస్తాయి. ఆలివ్ నూనె, బాదం నూనెను రెండింటిని సమాన భాగాలలో తీసుకోని మిక్స్ చేయండి. ఈ నూనెను చెప్పులు కరచిన చోట అప్లై చేయండి.









# వాటర్ బాటిల్స్ వాసన వస్తున్నాయా..

కొన్నిసార్లు వాటర్ బాటిల్స్ ఎంత క్లీన్ చేసినా ఆ వాసన పోదు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. ఎంత కడిగినా వాటర్ బాటిల్స్ వాసన వస్తున్నాయా.. ఇలా చేయండి.. ఏ కాలమైనా వాటర్ ఎక్కువగా తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వాటర్‌ని మనం ఎక్కువగా బాటిల్స్‌లో క్యారీ చేస్తాం. అయితే, వీటిని ఎక్కువ రోజులు వాడడం వల్ల అదో రకమైన వాసన వస్తుంటుంది. ఎంత క్లీన్ చేసినా ఆ వాసన పోదు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. అవేంటో తెలుసుకోండి. గిన్నెల్లోని వాసనని పోగొట్టేందుకు టీ, కాఫీ పౌడర్ బాగా హెల్ప్ చేస్తుంది. దీని కోసం టీ పొడితో డికాషన్ తయారు చేయాలి. దీనిని బాటిల్స్‌లో వేసి బాగా షేక్ చేయాలి. ఇది బాటిల్స్‌లోని వాసనని దూరం చేస్తుంది.

నిమ్మరసం.. నిమ్మరసంలో గుణాలు దుర్వాసనలు పోగొట్టేందుకు హెల్ప్ చేస్తుంది. దీని కోసం ముందుగా నిమ్మరసం తీసుకుని బాటిల్‌లో వేయండి. తర్వాత నీరు పోయండి. బాగా షేక్ చేయండి. దీని వల్ల చాలా వరకూ వాసన తగ్గుతుంది. దీని బదులు నారింజ తొక్కలు కూడా వేసి ఇలా చేయొచ్చు.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా బాటిల్స్‌లోని మురికి, వాసనని దూరం చేస్తాయి. ఓ టీ స్పూన్ బేకింగ్ సోడాని తీసుకోండి. దానిని బాటిల్‌లో వేసి నిండా నీరు నింపు ఓ రోజంతా అలానే ఉంచండి. తర్వాత రోజు ఆ బాటిల్‌ని చక్కగా క్లీన్ చేయాలి. దీని వల్ల వాసన తగ్గుతుంది.

సబ్బుతో క్లీన్ చేయడం.. చాలా మంది బాటిల్‌ని సరిగ్గా కడగాలి. ముందుగా సబ్బుతో వారానికి ఓ సారైనా క్లీన్ చేయాలి. ఇలా కడిగాక నీటిని అంతా చక్కగా తుడిచేసి కాసేపు ఎండలో పెట్టాలి.

నోటికి తగలకుండా.. నీరు తాగేటప్పుడు కొంతమందికి నోటికి దగ్గరగా పెట్టి తాగితే మరికొంతమంది నోటికి దూరంగా పెట్టి తాగుతారు. దగ్గరికి పెట్టిన వారు రోజు ఆ బాటిల్‌ని క్లీన్ చేయాలి. లేకపోతే వాసన వస్తుంది.







# ఈ క్రీమ్‌తో మీ స్కిన్ మెరవడం ఖాయం

ఇంట్లోనే తయారు చేసే ఈ క్రీమ్‌తో మీ స్కిన్ కొరియన్స్‌లా మెరవడం ఖాయం కొరియన్స్ స్కిన్ అనేది అందరికీ చాలా ఇష్టం. ఇందుకోసం కాస్ట్లీ క్రీమ్స్ మాత్రమే కాదు. కొన్ని టిప్స్ కూడా హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా రైస్ క్రీమ్ గురించి తెలుసుకుందాం. కొరియన్స్.. వారి స్కిన్, హెయిర్ కేర్.. మొత్తంగా బ్యూటీ కేర్‌లో రైస్‌ని ఎన్నో విధాలుగా వాడతారు. వీటిని వాడడం వల్ల గ్లాసీ స్కిన్ కనిపించడమే కాదు. హెయిర్ కూడా చాలా బావుంటుంది. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. ముఖ్యంగా స్కిన్‌ని మెరిపించేందుకు బియ్యంతో ఓ క్రీమ్ తయారు చేయొచ్చు. అదెలానో ఇప్పుడు చూద్దాం.

ముందుగా ఓ కప్పు బియ్యం తీసుకోండి. వీటిని ఓ రెండు సార్లు కడిగి నీటిలో వేసి నానబెట్టండి. అరగంటసేపు నానబెట్టాలి. నానబెట్టిన బియ్యాన్ని చక్కగా అన్నంలా వండుకోవాలి. మెత్తగా వండాలి. 1 కప్పు బియ్యానికి 2 కపులకి పైగానే నీరు పోసి మెత్తగా ఉడికించండి. ఆరబెట్టండి.. దీనిని ఓ గిన్నెలో వేసి ఆరబెట్టండి. ఆరిన అన్నాన్ని మిక్సీ జార్‌లో వేసి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. పేస్టులా చేయాలి. ఇందులో నీరు వేసి జ్యూస్‌లా చేయాలి. దీనిని వడకట్టాలి. మొత్తం పేస్టులా ఉండాలి. స్కిన్‌పై రాసినా ఎలాంటి ఇరిటేషన్ ఉండకుండా చూసుకోవాలి.

తేనె, ఆలివ్ ఆయిల్.. ఇప్పుడు అందులోనే ఓ చెంచా తేనె వేసి బాగా కలపండి. తేనెలో అద్భుత గుణాలు చర్మానికి ఎంతగానో మేలు చేస్తాయి. 5 నిమిషాల తర్వాత ఈ మిశ్రమంలో 2 స్పూన్ల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. దీనిని చక్కగా ఓ పేస్టులా చేయాలి. ఇలా తయారైన మిశ్రమాన్ని ఓ కంటెయినర్‌లో పెట్టాలి. దీనిని మూడు రోజుల పాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. అంతే మీ క్రీమ్ రెడీ అయినట్లే. ముఖాన్ని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఆరిన తర్వాత ముఖానికి ఈ క్రీమ్ అప్లై చేయండి. 20 నిమిషాల తర్వాత కడగండి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే ముఖంపై మెరుపు వస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.











# షాంపూ చేయడానికి ముందు ఇలా చేస్తే

హెయిర్ కేర్ అనేది చాలా ముఖ్యం. అందులో షాంపూ చేయడం కూడా అంతే ముఖ్యం. షాంపూ చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోవాలి. షాంపూ చేయడానికి ముందు ఇలా చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.. ప్రతి ఒక్కరికి జుట్టు అందంగా, నల్లగా, ఒత్తుగా ఉండాలని కోరుకుంటారు. ప్రతి మనిషి శారీరక సౌందర్యంలో జుట్టు ముఖ్య పాత్ర పోషిస్తుంది. అందుకే జుట్టు కోసం చాలా కేర్ తీసుకుంటారు. పాటించాల్సిన టిప్స్.. హెల్దీ, బ్యూటీఫుల్ జుట్టు అనేది ప్రతి ఒక్కరి కాన్ఫిడెన్స్‌ని పెంచుతుంది. ఇందుకోసం ఖరీదైన సెలూన్స్‌కి వెళ్ళాల్సిన అవసరం లేదు. హెయిర్ కేర్ ప్రోడక్ట్స్ వాడాలి. అయితే, కొన్ని టిప్స్ పాటిస్తే మీ జుట్టుని అందంగా మార్చుకోవచ్చు. అదే విధంగా తలస్నానం చేసే ముందుకు కొన్ని టిప్స్ పాటించాలి. ఇది మీ జుట్టుని అందంగా, మెరిసే లా చేస్తుంది. షాంపూ చేయడానికి ముందు జుట్టుకి నూనె రాయండి. దీని కారణంగా కుదుళ్ళకి నూనె పొరలా ఏర్పడి తేమని అందిస్తుంది. దీని వల్ల షాంపూలోని హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది. షాంపూ చేయడానికి ముందు, కొబ్బరి నూనె, ఆలివ్ నూనెతో జుట్టుని మసాజ్ చేయాలి. తర్వాత షాంపూ చేస్తే జుట్టు మెరుస్తుంది. దువ్వడం.. షాంపూ చేయడానికి ముందు జుట్టులో ఎలాంటి చిక్కులు లేకుండా బాగా దువ్వండి. దీంతో షాంపూ జుట్టుని మెరుగ్గా చేస్తుంది. వెడల్పాటి పండ్ల దువ్వెనతో జుట్టుని బాగా దువ్వండి. ఇది షాంపూ చేసేటప్పుడు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. గోరువెచ్చని నీరు.. షాంపూ చేయడానికి ముందు మీ జుట్టుని గోరువెచ్చని, చల్లని నీటితో జుట్టుని మొత్తం తడపండి. తర్వాత జుట్టుని కొద్దిగా స్క్వీజ్ చేయండి. సరైన మొత్తంలో షాంపూ.. జుట్టుకి సరైన మొత్తంలో షాంపూ వాడండి. ఎక్కువగా షాంపూ వేస్తే జుట్టు బలహీనమవుతుంది. మీరు షాంపూని వాడినప్పుడు దానిని గుండ్రంగా మసాజ్ చేయండి. తర్వాత షాంపూ నురగ మొత్తం పోయేలా నీటితో జుట్టుని క్లీన్ చేయండి.










# మగవారు ఈ విషయాలకి చాలా భయపడతారు..

ప్రతి ఒక్కరికీ జీవితంలో ఏదో విషయంలో అనుమానం ఉంటుంది. ముఖ్యంగా పురుషులకి అభద్రతా భావం ఉంటుంది. జీవితంలో మగవారు ఈ విషయాలకి చాలా భయపడతారు.. ఏ వ్యక్తికి అయినా కొన్ని విషయాల్లో కొన్ని ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయి. స్త్రీలే కాదు.. పురుషులకి ఈ విషయాల్లో కొద్దిగా భయం ఉంటుంది. పురుషులు తమ జీవితంలో చాలా విషయాల గురించి భయపడుతుం టారు. ఇది తీవ్రమైన సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌ని తగ్గిస్తుంది. పురుషులు భయపడే కొన్ని విషయాల గురించి తెలుసుకోండి. అంచనాలు అందులేకపోవడం.. సాధారణంగా మగవారిపై చాలా ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటాయి. వాటిని రీచ్ అవ్వడానికి చాలా కష్టపడతారు. అవి నెరవేరనప్పుడు వారి సెల్ఫ్ కాన్ఫిడెనన్స్‌ని దెబ్బతీస్తుంది. మగవారు తమ చుట్టూ ఉన్న వ్యక్తుల అంచనాలకు అనుగుణంగా జీవించాలి. అలా చేయలేనప్పుడు వారు ఓడిపోయినట్లుగా భావించి చాలా ఫీల్ అవుతారు. భావాలను వ్యక్తపరచడం.. ఆడవారు ఏవైనా తమ భావాలను ఈజీగా వ్యక్తపరుస్తారు. కానీ, మగవారు ఇందులో కాస్తా ఫెయిల్ అవుతారు. ఇలాంటి వాటిని ఎలా హ్యాండిల్ చేయాలో తెలియక చాలా టెన్షన్ పడుతారు. ఉద్యోగ భద్రత.. నేటి కాలంలో చాలా సంస్థలు ఉద్యోగులని తొలగిస్తున్నారు. ఈ పోటీ యుగంలో మగవారు తమ ఉద్యోగాల గురించి చాలా టెన్షన్ పడుతుంటారు. ఓ వ్యక్తి తన పని అనేది జీవితంలో చాలా ముఖ్యమైనది. ఉద్యోగంలో భద్రత లేకపోతే చాలా టెన్షన్ పడుతుంటారు. ఫిజికల్లీ.. ఆడవారు ఎలాగైతే మంచి ఫిజిక్ ఉండాలని కోరుకుంటారో.. మగవారు కూడా వేరేవారు ఇతరులలానే మంచి ఫిజిక్ ఉండాలని కోరుకుం టారు. కానీ, వారికి అలా లేకపోతే వారి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తగ్గి భయపడుతుంటారు. సంబంధంలో ప్రేమ, నమ్మకం, విశ్వాసంలో ఉండాలి. లేకుంటే ఆ బంధానికి ద్రోహం చేసినట్లే. దంపతుల మధ్య ఇవి కరువైనప్పుడు వారి పార్టనర్ అభద్రతా భావంతో ఉంటాడు.









# షాపింగ్ చేసేటప్పుడు....

సరుకులు కొంటుంటారు. కొనేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అప్పుడే ఐటెమ్స్, టైమ్ వేస్ట్ అవ్వదు. ప్రతి ఒక్కరికి ఇంటి సామాన్లు కొంటారు. వంట చేయడానికి కిరాణా సామాన్లు అవసరం. షాపింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ బడ్జెట్ ప్రకారం షాపింగ్ చేస్తారు. ఇంటికి కావాల్సిన వస్తువులు కొనేటప్పుడు బడ్జెట్ చూడడం చాలా ముఖ్యం. షాపింగ్ చేసేటప్పుడు ఇది చాలా ముఖ్యం. వంట సామాగ్రి కొనేటప్పుడు, వారానికి ఓ సారి కిరాణా దుకాణానికి వెళ్ళి అవసరాన్ని బట్టి అన్ని వస్తువులు కొనాలి. నోట్‌ప్యాడ్‌లో పెట్టండి.

అందులో మీకు ఏం కావాలి.. ఏమేం కొనాలి అనే వస్తువులని నోట్ చేసుకోండి. ఈ లిస్ట్‌లో అవసరమైన వస్తువులని తీసుకోవడంలో హెల్ప్ చేస్తుంది. సబ్బు, లిక్విడ్ లేకుండానే వీటితో గిన్నెలు క్లీన్ చేయొచ్చు.. లేబుల్స్ చెక్ చేయడం.. మీరు ఏవైనా వస్తువులు కొన్నప్పుడు లేబుల్స్ చెక్ చేయండి. ఈ లేబుల్స్‌పై ఆ వస్తువులకి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఉంటుంది. తయారైన డేట్, ఎక్స్‌పైరీ డేట్ వంటి ముఖ్య సమాచారం ఉంటుంది. ఇది చదివాకే కొనాలి. ఎక్స్‌పైర్ వస్తువులు కొంటే వాటిని తిన్నప్పుడు అలర్జీ వంటి సమస్యలు వస్తాయి. కొన్ని వస్తువులని ఎక్కువ రోజులు స్టోర్ చేయొద్దు. ఇవి త్వరగా పాడైపోతాయి. అలాంటి వాటిని తక్కువగా కొనాలి. పాలు, పెరుగు, పనీర్, వెన్న, పండ్లు, కూరగాయలు, బ్రెడ్, కేక్స్, కేకీలు ఇవన్నీ కూడా తక్కువగా కొనాలి. అప్పుడే అవి పాడవ్వకుండా ఉంటాయి. ఇలాంటి వస్తువులని ఎక్కువగా కొనొద్దు. ఎక్కువగా కొనండి.. అయితే, మీరు కొన్ని వస్తువులని ఎక్కువగా కొనొచ్చు. అవి షాంపూలు, బాడీ లోషన్స్, హ్యాండ్ వాష్ సబ్బులు, డిటర్జెంట్స్ ఇలాంటి వాటిపై చాలా సందర్భాల్లో ఆఫర్స్ ఉంటాయి. వీటిని కొనడం వల్ల తగ్గింపు ఉంటుంది. వీటిని ఎక్కువగా కొనొచ్చు. అయితే, కచ్చితంగా ఎక్స్‌పైరీ డేట్ చూసి కొనండి. ఇక ముఖ్యంగా మీరు షాపింగ్‌కి వెళ్ళినప్పుడు క్యారీ బ్యాగ్స్ తీసుకెళ్ళండి. క్లాత్ బ్యాగ్స్ వాడడం మంచిది. షాపుల్లో ప్లాస్టిక్ ఇస్తారు. వాటికి కూడా చార్జ్ చేస్తారు. ఈ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి నష్టం. అందుకే ఇవి కాకుండా క్లాత్ బ్యాగ్, జూట్ బ్యాగ్స్ వాడండి. దీని వల్ల డబ్బు ఆదాతో పాటు పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదు. ఇలాంటి టిప్స్ పాటిస్తే మీ డబ్బుతో పాటు టైమ్ కూడా ఆదా అవుతుంది. ఎప్పుడైనా సరే అవసరమున్నవే తీసుకోవడం మంచిది. తక్కువ రేటుకి వస్తున్నాయి కదా అని అవసరం ఉన్నా లేకపోయినా తీసుకుంటారు. అలా ఎప్పుడు కూడా తీసుకోవద్దు. దీని వల్ల వాటిని వాడం. డబ్బు వేస్ట్ అవుతుందని గుర్తుపెట్టుకోండి.



# నక్క తోక తొక్కిన మంచువారబ్బాయ్



మంచు మనోజ్ .. ప్రస్తుతం ఇండస్ట్రీలో మార్మోగిపోతున్న పేరు. మంచు మోహన్‌బాబు వారసుడిగా ఎంట్రీ ఇచ్చి ఎన్నో సినిమాల్లో హీరోగా నటించినా రాని క్రేజ్ ఒకే ఒక్క సినిమాలో విలన్‌గా చేసి క్రెడిట్ మొత్తం కొట్టేశాడు మనోజ్. తన తండ్రి విలన్‌గా నటించి హీరోగా మారితే.. మనోజ్ మాత్రం రివర్స్‌లో హీరో నుంచి విలన్‌గా మారాడు. వ్యక్తిగత జీవితంలో ఒడిదుడుకులు, ఫ్యామిలీలో ఆస్తి గొడవలతో కొన్నాళ్ల పాటు ఎంతో మనోవేదన అనుభవించిన మనోజ్‌కి ఎట్టకేలకు మంచి రోజులు వచ్చాయి. ఎనిమిదేళ్ల తర్వాత 'భైరవం'తో ఎంట్రీ ఇచ్చిన మనోజ్‌తో ' మిరాయ్ 'తో విలన్‌గా మారాడు. ఈ చిత్రంలో ఆయన నటన ప్రేక్షకుల చేత విజిల్స్ కొట్టించింది. కొన్ని సీన్లలో అయితే హీరో తేజని సైతం డామినేట్ చేసేశాడు. దీంతో మనోజ్‌కి మరిన్ని అవకాశాలొస్తాయని సినీ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. తాజా వార్త వింటుంటే అది నిజమేనని తెలుస్తోంది.

'మిరాయ్' చిత్రం చూసిన వారంతా మనోజ్‌లో ఇంత టాలెంట్ ఉందా అని ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలోనే ఆయనకు వరుస ఛాన్సులు క్యూ కడుతున్నాయి. తాజాగా వినిపిస్తోన్న టాక్ ప్రకారం మెగాస్టార్ చిరంజీవి చిత్రంలో మనోజ్ విలన్‌గా నటించనున్నాడట. 'వాల్తేరు వీరయ్య'తో తనకు బ్లాక్‌బస్టర్ అందించిన బాబీతో చిరంజీవి ఓ ప్రాజెక్టు చేయనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని దసరా రోజున ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ మూవీలో చిరంజీవిని ఢీకొట్టే పాత్రలో మనోజ్‌ని తీసుకోవాలని బాబీ అనుకుంటున్నాడట. ఇందులో విలన్ పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, దీనికి మనోజ్ అయితేనే న్యాయం చేయగలడని ఫిక్స్ అయిన బాబీ ఈ స్పెషల్ కాంబో సెట్ చేస్తున్నాడని ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తోంది. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి 'మిరాయ్' దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఇటీవలే ఆయన ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

చిరంజీవి, మోహన్‌బాబు మధ్య ఎంతో కాలంగా మంచి అనుబంధం ఉన్న సంగతి తెలిసిందే. ఇద్దరూ కలిసి ఎన్నో చిత్రాల్లో కలిసి నటించారు. కొన్ని సినిమాల్లో చిరంజీవికి మోహన్‌బాబు విలన్‌గానూ నటించారు. అలాంటిది ఇప్పుడు మోహన్‌బాబు కొడుకు చిరంజీవికి విలన్‌గా నటిస్తున్నారన్న వార్త ఇండస్ట్రీలో వైరల్‌గా మారింది. ఈ న్యూస్ తెలిసిన వారంతా మనోజ్ పంట పండినట్లేనని అభిప్రాయపడుతున్నారు.

# అక్కినేని ఫ్యాన్స్‌కి అద్భుతమైన అవకాశం

తెలుగు సినీ పరిశ్రమలో "నట సామ్రాట్"గా చిరస్మరణీయుడైన అక్కినేని నాగేశ్వరరావు పేరు ఎప్పటికీ చెరగని అక్షరాలుగా నిలిచిపోతుంది. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో జన్మించిన ఆయన చిన్న వయసులో ఎన్నో నాటకాల్లో నటించి వెండితెరపైకి ప్రవేశించారు. సుమారు 75 ఏళ్ల కెరీర్లో కొన్ని వందల చిత్రాల్లో నటించిన ఆయన తన సహజ నటనతో ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. దేవదాస్, మాయాబజార్, మిస్సమ్మ, ప్రేమనగర్, డాక్టర్ చక్రవర్తి వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు.



ముఖ్యంగా ప్రేమకథా చిత్రాల్లో రొమాంటిక్ హీరోగా తెలుగు తెరపై ఒక ప్రత్యేక ముద్ర వేశారు. నటనతో పాటు తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అక్కినేని నాగేశ్వరరావు చేసిన సేవలు అమూల్యమైనవి. ఆయన స్థాపించిన వల్ల తెలుగు సినిమా పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు బదిలీ కావడానికి దోహదపడింది. అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న ఏఎన్నార్ 1990లో దేశ అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారం అందజేసింది. 2014లో అక్కినేని కుటుంబ చిత్రంగా వచ్చిన 'మనం' ఆయన చివరి చిత్రం. పేగు క్యాన్సర్ బారిన పడిన ఆయన 90 ఏళ్ల వయసులో 2014, జనవరి 22న ఈ లోకాన్ని విడిచారు.

అక్కినేని నాగేశ్వరరావు 101వ జయంతి (సెప్టెంబర్ 22) సందర్భంగా అక్కినేని అభిమానులకు ఆయన వారసులు అదిరిపోయే బహుమతి అందిస్తున్నారు. ఆయన నటించిన చిత్రాల్లో ఎవర్‌గ్రీన్‌గా నిలిచిన డాక్టర్ చక్రవర్తి, ప్రేమాభిషేకం చిత్రాలను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 20, 21వ తేదీల్లో తెలుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన థియేటర్లలో ఈ చిత్రాలను ఉచితంగా ప్రదర్శించనున్నారు. ఏఎన్నార్ నటనని చూస్తూ పెరిగిన లక్షలాది మంది ప్రేక్షకులకు, అభిమానులకు ఇది ఓ అపురూప కానుకగా చెప్పొచ్చు. నట సామ్రాట్ మధురమైన నటన చూసి పెరిగిన తరం నుంచి కొత్త తరం వరకు అందరికీ మరిచిపోలేని అనుభూతిని అందించడమే దీని ఉద్దేశమని అక్కినేని కుటుంబం చెబుతోంది. ఈ రెండు చిత్రాల రీ రిలీజ్ టికెట్లు 2025 సెప్టెంబర్ 18 నుంచే బుక్ మై షోలో ఉచితంగా అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్‌లోని పలు థియేటర్లతో పాటు విజయవాడలో స్వర్ణ ప్యాలెస్, వైజాగ్‌లో క్రాంతి థియేటర్, ఒంగోలులో కృష్ణ టాకీస్‌తో పాటు మరికొన్ని నగరాలు, పట్టణాల్లో ఈ చిత్రాలను ప్రదర్శించనున్నారు.

# రెచ్చిపోయిన కిరణ్ అబ్బవరం



టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం కొత్త చిత్రం K-ర్యాంప్' టీజర్ విడుదలైంది. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్టైనర్ లో యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. బూతులు, డబుల్ మీనింగ్ డైలాగ్స్, రొమాంటిక్ సీన్స్ తో టీజర్ యూత్ ని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం అక్టోబర్ 18న దీపావళి సందర్భంగా విడుదల కానుంది. టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా K-ర్యాంప్'. జైన్స్ నాని అనే డెబ్యూ డైరెక్టర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. టైటిల్ తోనే ఇది యూత్ ని ఆకట్టుకునే సినిమా అని చెప్పకనే చెప్పిన చిత్ర బృందం.. తాజాగా ఈ మూవీ టీజర్ ను లాంచ్ చేశారు. బూతులు, డబుల్ మీనింగ్ డైలాగ్స్, రొమాంటిక్ సీన్స్, లిప్ లాక్స్ తో ఒక నిమిషానికి పైగా నిడివితో ఈ టీజర్ కట్ చేశారు. కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. నరేష్, సాయి కుమార్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్లపై సినిమా రూపొందుతోంది. దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న ఈ చిత్రం థియేట్రికల్ రిలీజ్ కాబోతోంది.

## అల్లు అరవింద్‌పై సెటైర్లు..

# క్లారిటీ ఇచ్చిన బండ్ల గణేష్



నటుడు, నిర్మాత బండ్ల గణేష్ మైక్ అందుకుంటే ఎలా మాట్లాడతారో మనందరికీ తెలుసు. ఈశ్వరా.. పరమేశ్వరా.. పవనేశ్వరా అంటూ గతంలో సినీ ఫంక్షన్స్ లో ఆయన ఇచ్చిన స్పీచులు ఇప్పటికీ వైరల్ అవుతుంటాయి. అందుకే ఆయన స్పీచుల కోసం వెయిట్ చేస్తుంటారు. అయితే కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న బండ్లన్న.. సినిమా ఈవెంట్స్ లోనూ పెద్దగా కనిపించడం లేదు. తాజాగా 'లిటిల్ హార్ట్స్' సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొన్న ఆయన, ఎప్పటిలాగే తన మాటలతో ఆకట్టుకున్నారు. అయితే ఈ సందర్భంగా అగ్ర నిర్మాత అల్లు అరవింద్ పై చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. దీనిపై బండ్ల క్లారిటీ ఇచ్చారు. బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "కష్టాలు కన్నీళ్లు బాధలు.. అన్నీ ప్రిపేర్ అయ్యి సినిమా ఇండస్ట్రీకి రావాలి. కొన్ని వందల కోట్లలో ఎవరో ఒకరికి అన్నీ దక్కుతాయి. ఒక స్టార్ కమెడీయన్ కి కొడుకుగా పుడతాడు.. ఒక మెగాస్టార్ బామ్మర్దిగా ఉంటాడు.. ఒక ఐకాన్ స్టార్ కి తండ్రిగా ఉంటాడు. అలా వంద కోట్లలో ఒకడు ఉంటాడు. కానీ మనందరం కష్టపడాల్సిందే.. తప్పదు. ఆయన మాత్రం ఎప్పుడూ కాలు మీద కాలు వేసుకుంటాడు. ఆయన ఎవరికీ అందుబాటులో ఉండడు. ఆయన అనుకున్నవారికి అందుబాటులోకి వెళ్తాడు. అదీ జీవితం అంటే. అంత మహర్జాతకుడ్ని నా జీవితంలో చూడలేదు. ఇక చూడను కూడా. ఆయన జీవితాన్ని అంత అద్భుతంగా ప్లాన్ చేసుకున్న అల్లు అరవింద్ ఇక్కడకు రావటం సంతోషంగా ఉంది" అని అన్నారు. "లిటిల్ హార్ట్స్ సినిమాని రిలీజ్ చేసిన బన్నీ వాసుని, వంశీని అభినందించాలి. ఇలాంటి చిన్న సినిమాకి కోటిన్నర ఖర్చు పెట్టి జనాల్లోకి తీసుకెళ్లారు. మామూలు విషయం కాదు. నిర్మాతను ఎంత అభినందించాలో, వీళ్ళిద్దరినీ అంతే అభినందించాలి. అల్లు అరవింద్ కష్టపడకుండానే ఈ స్థాయికి వచ్చారనే విధంగా బండ్ల మాట్లాడటం సరికాదని పలువురు నెటిజన్లు కామెంట్లు చేశారు.

# ఎన్టీఆర్‌కు గాయాలు..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో NTR Neel సినిమాలో నటిస్తున్నారు. అయితే, తాజా సమాచారం ప్రకారం, హైదరాబాద్‌లో ఒక కమర్షియల్ యాడ్ షూట్‌లో పాల్గొన్న తారక్ కాలికి స్వల్ప గాయమైందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ భారీ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి NTR Neel అనే వర్కింగ్ టైటిల్ తో పిలుచుకుంటున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే తాజాగా షూటింగ్ లో తారక్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. సినిమా సెట్స్ లో కాకుండా, ఓ యాడ్ షూటింగ్‌లో ఆయనకు దెబ్బలు తగిలినట్లుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ఓ కంపెనీ కోసం హైదరాబాద్‌లో కమర్షియల్ యాడ్ షూట్ చేస్తున్నారట. ఈ క్రమంలోనే ఆయన కాలికి స్వల్ప గాయమైందని వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి తెలియాల్సి ఉంది. తారక్ కు గాయాలు అయ్యాయనే వార్త విని అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని పోస్టులు పెడుతున్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన 'మహావతార్ నరసింహ'..

బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించిన 'మహావతార్ నరసింహ' చిత్రం ఓటీటీలోకి వచ్చేస్తోంది. కేవలం 15 కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా, ఏకంగా 320 కోట్ల రూపాయలు వసూలు చేసి సంచలనం సృష్టించింది. థియేటర్లలో దుమ్మురేపిన ఈ యానిమేషన్ మూవీ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. మరికొన్ని గంటల్లో ఓటీటీలో విడుదల కానున్న ఈ చిత్రం డిజిటల్ స్క్రీన్‌పై కూడా ట్రెండ్ సృష్టిస్తుందో లేదో చూడాలి. ఎన్నో సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. రూ.40 కోట్ల బడ్జెట్ తో రూపొందిస్తే, ప్రపంచ వ్యాప్తంగా ఏకంగా రూ. 320 కోట్లు వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి సిద్ధమైంది. తాజాగా ఈ మూవీ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లోకి వచ్చేసింది.



'మహావతార్ నరసింహ' సినిమా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా అందుబాటులోకి వచ్చింది. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి పలు ప్రధాన భారతీయ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. సెప్టెంబర్ 19న మధ్యాహ్నం 12:30 గంటల నుంచి ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ ప్రారంభమైంది. థియేటర్లలో ఘన విజయం సాధించిన ఈ యానిమేషన్ మూవీకి స్మాల్ స్క్రీన్స్ పైనా మంచి రెస్పాన్స్ వస్తోంది. కొన్ని వారాల పాటు నెట్ ఫ్లిక్స్ టాప్ ట్రెండ్స్ ఉండే అవకాశం ఉంది. నరసింహ పురాణం, విష్ణు పురాణం, శ్రీమద్ భాగవత పురాణం ఆధారంగా 'మహావతార్ నరసింహ' సినిమా తెరకెక్కింది. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో మొదటి చిత్రంగా డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఈ చిత్రాన్ని రూపొందించారు. జయపూర్ణ దాస్ స్టోరీ రాశారు.

# నాగ్ అశ్విన్ పోస్ట్ వెనకున్న ఆంతర్యం?




'కల్కి 2898 చిత్రం బాక్సాఫీస్ దగ్గర రూ. 1000 కోట్ల క్లబ్ లో చేరింది. దీంతో పార్ట్-2పై అందరిలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్, నాగ్ అశ్విన్ కలిసి బిగ్ స్క్రీన్ మీద ఈసారి ఎలాంటి మ్యాజిక్ చేస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెకండ్ పార్ట్ లో దీపిక పదుకొనే పాత్రకు అధిక ప్రాధాన్యత ఉంది. అయితే ఉన్నట్టుండి 'కల్కి 2' నుంచి దీపికని తొలగించడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీని గురించే చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాగ్ అశ్విన్ షేర్ చేసిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.

సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా దీపికను తొలగించడం గురించే పోస్టులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ షేర్ చేసిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది.

'కల్కి 2898 సినిమాలో కృష్ణుడు పాత్ర ఎంట్రీ సీన్‌ను నాగ్ అశ్విన్ తన ఇన్స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అందులో "అశ్వత్థామా.. కర్మ నుంచి ఎవరూ తప్పించుకోలేరు.. నీ కర్మను నువ్వు అనుభవించ క తప్పదు" అంటూ అశ్వత్థామను కృష్ణుడు హెచ్చరిస్తాడు. దీన్ని నాగి షేర్ చేస్తూ ఓ ఇంట్రెస్టింగ్ క్యాప్షన్ పెట్టారు. "జరిగిన దాన్ని మీరు మార్చలేవు.. కానీ తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చు" అని రాసుకొచ్చారు. దీపికా పదుకొనేని 'కల్కి 2' నుంచి తీసేస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే నాగ్ అశ్విన్ ఇలా కర్మ సిద్ధాంతం గురించి పోస్ట్ పెట్టడంతో.. ఆమెను ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టారని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీపికాని ఎందుకు తప్పించారనేది మేకర్స్ చెప్పలేదు కానీ.. నాగి పోస్ట్ చూస్తుంటే ఆమె వల్ల బాగానే ఇబ్బంది పడినట్లు అర్థమవుతోందని అంటున్నారు.

'కల్కి 2' సినిమా నుంచి దీపికా పదుకొనేని తప్పించడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. దీపిక తన రెమ్యునరేషన్ 25 శాతం పెంచారని, తనతో పాటు తన పర్సనల్ టీంకి కూడా ఫైవ్‌స్టార్ సదుపాయాలు కల్పించాలని కోరారని టాక్ వినిపిస్తోంది. అంతేకాకుండా రోజుకు 7 గంటలు మాత్రమే వర్క్ చేస్తాననే కండీషన్ పెట్టినట్లుగా కూడా చెప్పుకుంటున్నారు. పారితోషికం విషయంలో మేకర్స్ కాస్త వెనక్కి తగ్గినప్పటికీ, ఆమె ఇతర డిమాండ్స్ కారణంగా ప్రాజెక్ట్ నుంచి తొలగించినట్లుగా ప్రచారం జరుగుతోంది.

ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ, వైజయంతీ మూవీస్ పెట్టిన పోస్టుని బట్టి ఆమెకు కమిట్మెంట్ లేకపోవడం వల్లనే దర్శక నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నారనే విషయం స్పష్టమవుతోంది.

# సెకండ్ వీక్‌లోకి మిరాయ్..



యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ.112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు. వీఎఫ్ఎక్స్ వర్క్, యాక్షన్ సీక్వెన్సులు హాలీవుడ్ స్థాయిలో ఉండటంతో ప్రేక్షకులు వెండితెరపై మళ్లీ మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్‌తో రాజీ లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,